




www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

TUESDAY 4TH AUGUST 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 130 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 5 ఆగస్టు 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 130 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్

హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు

047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ

లిల్లీ ఫార్మా కంపెనీ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్



# కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

-అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను తీసుకుంటాం

-లక్షకోట్ల ప్రాజెక్టు కుంగిపోవడం బాధాకరం

-అసెంబ్లీలో చర్చకు పెడతామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన





**హైదరాబాద్,ఆగస్ట్4:** కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదిక కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. దీనిని అసెంబ్లీలో పెడతామని అన్నారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు. క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. దీనిపై అన్ని రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు- తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణతో పాటు- కమిషన్ సూచనలను అమలు చేసేందుకు ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదనే అన్ని వివరాలనూ మీడియా ముందు ఉంచామని తెలిపారు. జలవనరుల కోసం కొట్లాడి తెచ్చుకున్న

## తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

నాలాలు పొంగి పొర్లడంతో ట్రాఫిక్ జామ్

అవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరిక



**హైదరాబాద్ ,ఆగస్ట్4:** కొన్నిరోజులుగా వర్షాలు లేక పంటలు ఎండుతున్న రైతులకు వాతావరణం చల్లటి జల్లులకబురు చెప్పింది. సోమవారం తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్‌లో కుండపోత వాన కురవటంతో రాష్ట్రం అంతటా విస్తరించే అవకాశం ఉందని ముందుగా వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అనుకున్నట్లుగానే వర్షాలు రాష్ట్రం అంతటా విస్తరించాయి. పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తుంటే.. మరికొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటం రైతులకు కాస్త ఊరటనిచ్చు అశంమని చెప్పవచ్చు. రంగారెడ్డి, వికారదాబాద్, నల్గొండ జిల్లాల్లో కొన్ని ఏరియాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్, మంచిర్యాలు, మెదక్, నాగర్ కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో తేలికపాటి వర్షం కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. గాలి వేగం గరిష్టంగా గంటకు 40 కి.మీ కంటే తక్కువ (గాలులలో) ఉండగా.. తేలికపాటి ఉరుములతో కూడిన వర్షాలు వచ్చే అవకాశం వుందని తెలిపారు. మరోవైపు హైదరాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మేడ్చల్

## 50శాతం రిజర్వేషన్ల పరిమిత ఎత్తివేయకుండా అడ్డంకి

### బిజెపి తీరుపై మండిపడ్డ పిసిసి ఛీఫ్ మహేశ్ గౌడ్

యాదాద్రి భువనగిరి,: రిజర్వేషన్లపై యాభై శాతం క్యాప్ ను ఎత్తేసేందుకు కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతోందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడిన ఆయన.. బీజీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్ బిల్లు గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపించామని.. కానీ కేంద్రం ప్రభుత్వం అడ్డుపడుతోందని అన్నారు. బీసీల పట్ల బీజేపీ పార్టీ కి ప్రేమ లేదన్నారు మహేష్ కుమార్ గౌడ్. మొదటి నుంచి బీసీ రిజర్వేషన్ల పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు,



## మరోమారు భారత్‌పై ట్రంప్ అక్కసు

### మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరిక

వాషింగ్టన్,ఆగస్ట్4: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరోసారి తన ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. ఇటీవల భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధిస్తున్నట్లు- ప్రకటించిన ట్రంప్.. తాజాగా మరిన్ని సుంకాలు విధిస్తానని హెచ్చరించారు. ఇప్పటికే భారత్‌పై విధించిన 25 శాతం ప్రతీకార సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. రష్యా నుంచి భారత్ భారీగా చమురు కొనుగోలు చేస్తోందని, ఆ చమురును మళ్లీ విక్రయిస్తోందన్నారు. బహిరంగ మార్కెట్‌లో చమురు




## కాళేశ్వరం కోసం అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు



### జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్,ఆగస్ట్4:** కాళేశ్వరం ప్రాజెక్టు కోసం గత పాలకులు అధిక వడ్డీలతో రూ.84వేల కోట్ల అప్పు తెచ్చారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. క్యాబినెట్ భేటీ- అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులతో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. రూ.38వేల కోట్లతో తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. మేడిగడ్డకు మార్చారని చెప్పారు.

# కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

తెలంగాణలో దాదాపు రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం మేడిగడ్డ కుంగిపోయే ప్రమాదంలో పడింది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనం దుర్వినియోగాన్ని దృష్టిలో పెట్టు-కొని న్యాయ విచారణ కోసం జస్టిస్ పీసీ ఘోష్‌ను నియమించాం. ఘోష్ కమిషన్ అందరితో మాట్లాడి ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. ఇందులో రాజకీయ ఆరోపణలు లేవు. ఇది ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టు కాదు.. స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్ ఇచ్చిన రిపోర్టు. కాళేశ్వరం నిర్మాణం, నిర్వహణ అవకతవకలు అన్నింటికీ బాధ్యుడు, జవాబుదారీ అప్పటి సీఎం కేసీఆరే అని నివేదికలో పేర్కొన్నారు. నిపుణుల కమిటీ- సూచనలకు కాకుండా సొంత నిర్ణయంతోనే మేడిగడ్డ వద్ద బ్యారేజీని నిర్మించారు. రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఆరోపించారు. కాళేశ్వరం అవకతవకలపై విచారణ చేయిస్తామని మేనిఫెస్టోలో చెప్పామని, కమిషన్ ఛైర్మన్‌గా వ్యవహరించిన పీసీ ఘోష్ నిబద్ధత ఉన్న వ్యక్తి అని రేవంత్ చెప్పారు. కేసీఆర్, హరీష్ రావు సహా అనేక మందిని ఘోష్ విచారించారని, 16 నెలల విచారణ తరువాత 665 పేజీల నివేదిక ఇచ్చారని సీఎం తెలిపారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని..అలా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిపోయిందని సీఎం విమర్శించారు. వైఎస్‌ఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రాణహిత చేవెళ్లను ప్రారంభించారని, రీడిజైనింగ్ పేరుతో కేసీఆర్ డిజైన్లను మార్చారని ఆరోపించారు. ప్రాజెక్ట్ నిర్మించిన మూడేళ్ల లోపే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని సీఎం గుర్తు చేశారు. అన్నారం, సుందిళ్లలో కూడా లోపాలున్నాయని రిపోర్ట్ ఇచ్చిందని సీఎం రేవంత్ చెప్పారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని, త్వరలోనే అసెంబ్లీకి నివేదికను రిపోర్ట్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అన్ని పార్టీల సూచనలు, అభిప్రాయాలు తీసుకుంటామని సీఎం తెలిపారు. అందరి ఆమోదం మేరకు ఏం చేయాలో నిర్ణయిస్తామని రేవంత్ చెప్పారు.

ప్రజాప్రతినిధులకు కమిషన్ నివేదిక ఇస్తామని, అందరూ స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పొచ్చని సీఎం రేవంత్ వెల్లడించారు. ఎవరి పైనా వ్యక్తిగత ద్వేషంతో నిర్ణయాలు తీసుకోవడం లేదని, కమిషన్ రిపోర్ట్‌పై ఎవరు ఏ రకంగా మాట్లాడతారనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, జిల్లాలలో తదుపరి 2-3 గంటల్లో మోస్తరు వర్షం వచ్చే అవకాశం వుంది.

హైదరాబాద్ లో వాన బీభత్సం సృష్టించింది. సోమవారం మధ్యాహ్నం మొదలైన వాన నాన్ స్టాప్ గా కురుస్తూ నగరాన్ని ముంచేసింది. కుండపోత అనే పదం కూడా తక్కువే అన్నట్లుగా కురిసిన వానకు

నగరంలో ఎక్కడ చూసినా నీళ్లతో వాగులు, చెరువులను తలపించాయి. రోడ్లన్నీ నదులను గుర్తు చేశాయి. సుమారు గంటకు పైగా వర్షం కురుస్తూనే ఉంది. పలు ప్రాంతాల్లోమోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఇవాళ కురిసిన వర్షంలో సిటీలోనే సంపన్న ఏరియాగా పేరున్న జూబ్లీహిల్స్ లో అత్యధిక వర్షపాతం నమోదైంది. జడివాన కురిసినట్లుగా వర్షం దంచికొట్టడంతో జూబ్లీహిల్స్ లో 7.4 -ప వర్షపాతం నమోదైనట్లు- వాతావరణ కేంద్రం వెల్లడించింది. గంటలోగా ఇంత వర్షపాతం నమోదవ్వడం చాలా కాలం తర్వాత నగర వాసులు చూస్తున్నారు. జూబ్లీహిల్స్ తర్వాత మెహిదీపట్నంలో 5.3 -ప వర్షం కురిసింది. ఆ తర్వాత శ్రీనగర్ కాలనీ లో 5 సెంటీ-మీటర్ల వాన నమోదైంది. ఆ తర్వాత వర్షపాతం వరుసగా బంజారాహిల్స్ 4.6, యూసఫ్ గూడా 3.9 , ఖైరతాబాద్ 3.6 , మైత్రివనం 3.4, కూకట్ పల్లి3, మెహిదీపట్నం 3 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోందైంది. మరోవైపు రాజేంద్రనగర్, కాప్రా, చర్లపల్లి, గాంధీభవన్, అత్తాపూర్, ఫలక్నామా, మల్కాజిగిరి, మూసాపేట్, ఏఎస్ రావు నగర్, మాదాపూర్, మల్లపల్లి, గోషామహల్, ఆనంద్ బాగ్ ఏరియాల్లో 2 -ప వర్షం కురిసినట్లు- వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇక భారీ వర్షం కారణంగా నగరవాసులు బయటికి రావద్దని సిటీ- ట్రాఫిక్ పోలీసులు, హైడ్రా అధికారులు సూచించారు. నాలాలు పొంగుతుండటంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో భారీ ట్రాఫిక్ జాం అవుతున్న కారణంగా.. రోడ్లపైకి వస్తే ట్రాఫిక్ లో ఇరుక్కుంటారని హెచ్చరించారు. వాన నిలిచే వరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో ఎన్నడూ లేనంత వాన కురుస్తోంది. దీంతో నగరంలో వీధులన్నీ జలమయం అయ్యాయి. భారీ వరద కారణంగారోడ్లు వాగులు, నదులను తలపిస్తున్నాయి. నాలాలు పొంగుతున్నాయి. పట్టగలే సాయంత్రం అయినట్లుగా మారిపోయింది పరిస్థితి. దీంతో పోలీసులు వాహనదారులకు, హైదరాబాదీలకు సూచనలు చేశారు. అదే విధంగా ఆఫీసుల్లో ఉన్న వాళ్లు వర్షం నిలిచే వరకు బయల్దేరవద్దని హెచ్చరించారు. భారీగా వరద పారుతుండటంతో రోడ్లపైన వాహనాలు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భారీగా ట్రాఫిక్ జాం అయ్యే అవకాశం ఉండటంతో వర్షం కాస్త రిలీఫ్ ఇచ్చిన తర్వాతే బయలు దేరాలని సూచించారు పోలీసులు. సిటీ- మొత్తానికి ఉరుములు, మెరుపులు, పిడుగులు పడే చాన్స్ ఉందని.. ఎక్కడ ఉన్నవాళ్లు అక్కడే ఉండాలని సూచించారు. నగరవాసులు ఏదైనా ప్రదామానికి గురైతే 100 కు డయల్ చేయాలని సూచించారు.

# లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్





హైదరాబాద్ ,ఆగస్ట్4: లైఫ్ సైన్సెస్ కేపిటల్‌గా హైదరాబాద్ కు గుర్తింపు లభించిందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లో ఫార్మా కంపెనీలకు జినోమ్ వ్యాలీ ప్రత్యేకమైనది అన్నారు. అమెరికాకు చెందిన ఫార్మా కంపెనీని, గచ్చిబౌలిలో ప్రముఖ లిల్లీ ఫార్మా కంపెనీని సిఎం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ మీడియాతో మాట్లాడుతూ..2047 నాటికి 3 ట్రిలియన్ల ఎకానమీగా తెలంగాణ ఉంటుందని తెలియజేశారు. దేశ ఆర్థిక వ్యవస్థలో 10 శాతం తెలంగాణ నుంచే అందిస్తామని, హైదరాబాద్ నుంచే 40 శాతం ఫార్మా ఉత్పత్తులు, అత్యధిక వ్యాక్సిన్లు తయారవుతున్నాయని అన్నారు. పరిశ్రమలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, అభివృద్ధి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణం కల్పిస్తామని చెప్పారు. హైదరాబాద్‌ను భవిష్యత్ గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా మారుస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈరోజు చరిత్రక మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. 2000లకు పైగా లైఫ్ సెన్సెస్ కంపెనీలు హైదరాబాద్ లో ఉన్నాయని చెప్పారు. 200కి పైగా ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నగరం నుంచి తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ ఆఫ్ ఇండియాగా మారుతోందన్నారు. 2047 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఎలీ లిల్లీ సంస్థ లీడర్ షిప్ ను, ఉద్యోగులను హైదరాబాద్ నగరానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాను. ఈ రోజు ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన కేంద్రం... ఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుంది. ఈ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సెంటర్, ప్రపంచవ్యాప్తంగా రోగులకు పరిష్కారాల కోసం పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎలీ లిల్లీ సంస్థను హైదరాబాద్ నగరంలో ఏర్పాటు- చేయడమంటే ఈ నగరం ఘనతను మీరు ప్రపంచానికి చాటి చెప్పినట్లే. హైదరాబాద్ నగరంలో టాలెంట్ ఉంది, లీడర్‌షిప్ ఉంది, విజన్ ఉంది, మంచి పాలసీ ఉంది, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అందుకే ఎలీ లిల్లీ లాంటి గ్లోబల్ లీడర్‌కు ఇది అనుకూలమైన కేంద్రంగా మారింది. భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా హైదరాబాద్ ఇప్పటికే గుర్తింపు పొందిందని అన్నారు. భారత్‌లో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిలో సుమారు 40 శాతం తెలంగాణలోనే జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ప్రతి 3 టీ-కాలలో ఒకటి హైదరాబాద్‌లో అభివృద్ధి చేయడం లేదా తయారవుతుండటం మాకు గర్వకారణం. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీ, భారత దేశంలోని అతిపెద్ద లైఫ్ సైన్సెస్ పరిశోధన- అభివృద్ధి సముదాయంగా నిలిచింది. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఫార్మాస్యూటికల్, బయో-టె-క్నాలజీ సంస్థల కోసం హైదరాబాద్ అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రపంచ గమ్యస్థానంగా మారింది. ఈరోజు, ఎలీ లిల్లీ సంస్థ రాకతో, లైఫ్ సైన్సెస్ రంగంలో మేము మరో మెట్టు-కు చేరుకున్నాం. మధుమేహం, ఆంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ రంగాలలో ఎలీ లిల్లీ సంస్థ కృషి ఒక గేమ్‌ఛేంజర్ గా నిలిచిపోతుందని అన్నారు.

## నల్లగొండలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం

### ఇందిరాభవన్‌గా నామకరణం

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్య

నల్లగొండ,ఆగస్ట్4: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎవరో తనకు తెలియదు అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కవిత బీసీ ధర్నా జోక్ అని ఎద్దేవా చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంతో కోట్లాడుతాం అని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఎమ్మెల్సీ కవిత ధర్నాచౌక్ వద్ద 72 గంటల నిరాహార దీక్షను చేపట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు పోరాటం చేస్తా అని కవిత తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. మినిస్టర్ క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడారు. 'క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశాం. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాకపోవడంతో మొదటి ఏడాది నేను బాధపడ్డాను. ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుంటే ఆనందంగా ఉంది. కాంగ్రెస్ పార్టీలో అందరూ సమానమే. నల్లగొండ జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్ట్ లను ఏడాదిలో పూర్తి చేస్తాం' అని మంత్రి చెప్పారు.

కేబినెట్‌లో జరగబోయే చర్చపై నేను ముందుగా మాట్లాడను. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ నిందితులు జైలుకు వెళ్తారు. నా ఫోన్ ట్యాప్ కాలేదు. ఏపి తలపెట్టిన బనకచర్ల కట్టనివ్వం. కాళేశ్వరం నివేదికపై కేబినెట్‌లో సమగ్రంగా చర్చిస్తాం. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని అందరికీ తెలుసు, ఇప్పటికే కొందరిపై చర్యలు తీసుకున్నాం. కవిత ఎవరో నాకు తెలియదు. కవిత బీసీ ధర్నా జోక్. బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంతో కొట్లాడుతాం. ఆర్డినెన్సును సాధిస్తాం. నారా లోకేష్‌కు రాజకీయ అవగాహన లేదు. భనకచర్లపై అవసరమైతే కేంద్రంపై కొట్లాడుతాం. బనకచర్ల నిర్మాణాన్ని అడ్డుకుంటాం' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేడు నల్లగొండ జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. మినిస్టర్ క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌గా నామకరణం చేశారు. ఆపై యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డికి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదుపాయాలను, భూమి పూజకు సంబంధించిన వివరాలను సీఎంకు మంత్రి వివరించారు. స్కూల్ నిర్మాణ పనులకు భూమి పూజ, క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కందూరు జైవీర్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డికి ఫోన్ చేయగా.. స్పీకర్ ఆన్ చేసి మాట్లాడారు. మీరు మరలా సీఎం కావాలని ప్రత్యేక పూజలు చేశా అని సీఎంకు మంత్రి తెలిపారు. అందుకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. ఆపై మిగతా ఎమ్మెల్యేలతో సీఎం మాట్లాడారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. నల్గొండలో 22 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రే-టె-డ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను నిర్మిస్తున్నారు. తెలంగాణ విద్యా రంగంలో యంగ్ ఇండియా ఇంటిగ్రే-టె-డ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా విప్లవాత్మక మార్పు ప్రారంభం కానుంది. పేద ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని, తెలంగాణ విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీ-పడాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు- మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన డిజిటల్ లైబ్రరీలు, స్మార్ట్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్‌లు ఇక్కడ ఉంటాయని

చెప్పారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే చారిత్రాత్మక కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని మంత్రి పేర్కొన్నారు.



50శాతం రిజర్వేషన్ల పరిమిత

## ఎత్తివేయకుండా అడ్డంకి

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాహాటంగానే వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఎస్ సి, ఎస్ టి, బీసీ మైనార్టీల పట్ల ఎందుకు మీకు వివక్ష..? అని కిషన్ రెడ్డి ని సూటిగా ప్రశ్నిస్తున్నట్లు- చెప్పారు.

ముస్లింలను సాకుగా చూపించి బీసీ బిల్లును అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఉత్తరప్రదేశ్ లో బీజేపీ ప్రభుత్వం ఉందని.. ఇక్కడ మెలిక పెడుతున్నవళ్లు అక్కడ ఎలా అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలని ఆరవతేదీన జంతర్ మంతర్ వద్ద ముఖ్యమంత్రితో సహా అందరూ ధర్నా చేస్తున్నట్లు- తెలిపారు. ఢిల్లీలో చేపట్టనున్న ధర్నా గురించి మాట్లాడిన పీసీసీ చీఫ్.. బీసీ రిజర్వేషన్ల బిల్లు సాధన-కై- పన్నెండు వందల మంది నాయకులు -ట్రైన్ ద్వారా ఢిల్లీ వెళుతున్నట్లు- తెలిపారు. వాకిటి శ్రీవారి , పొన్నం ప్రభాకర్, ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తో కలిసి చర్లపల్లి నుంచి నాయకుల తో ఆలేరు వరకు -ట్రైన్ లోజర్నీ చేసినట్లు- చెప్పారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు యావత్ దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా మారిందన్నారు.

## కాళేశ్వరం కోసం అధిక వడ్డీలతో
## రూ.84వేల కోట్ల అప్పు

భారీగా తెచ్చిన అప్పులతో చేపట్టిన కాళేశ్వరం.. భారత రాష్ట్ర సమితి హయాంలోనే కూలిపోయిందన్నారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై న్యాయ విచారణ చేయిస్తామని గతంలోనే హామీ ఇచ్చాం. అధికారంలోకి వచ్చాక జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో న్యాయ విచారణ చేపట్టాం. రాజకీయ అంశాలు జోడించకుండా విచారణ జరపాలని కోరాం. 660 పేజీలతో నివేదికను కమిషన్ నీటిపారుదల శాఖకు ఇచ్చింది. నివేదికను ముగ్గురు అధికారుల కమిటీ- 25 పేజీలతో సంక్షిప్తం చేసింది. 2016లో మేడిగడ్డ ప్రాజెక్టు అగ్రిమెంట్ జరిగింది. 2019లో కాళేశ్వరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. 2023లో మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయింది. బ్యారేజ్ కుంగుబాటు-పై ఎన్‌డీఎస్‌ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ-) నివేదిక ఇచ్చింది. మేడిగడ్డ నిర్మాణంలో ఎ÷-లానింగ్, డిజైన్‌లో లోపాలున్నాయని తేలింది. మేడిగడ్డతోపాటు- అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులోనూ ఇదే సమస్య ఉందని కమిటీ- వెల్లడించింది. మూడు బ్యారేజీల్లో నీటి నిల్వకు అవకాశం లేదని తెలిపింది. తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవన్న కేసీఆర్ నిర్ణయం నిజాయతీతో కూడింది కాదని జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ- పేర్కొంది. అక్కడ తగినంత నీరు ఉందని అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి చెప్పారు. 70శాతం నికర నీటి లభ్యత ఆధారంగా హైడ్రాలజీ క్లియరెన్స్ ఇచ్చినట్లు- కేంద్రం లేఖ రాసింది. కేంద్రం నిర్ణయాన్ని కాదని నీటి లభ్యత లేదని గత ప్రభుత్వం లేఖ రాసింది. ఆ లేఖ వెనుక దురుద్దేశాలు ఉన్నాయని అర్థం అవుతోంది. కేసీఆర్ వేసిన నిపుణుల కమిటీ- మేడిగడ్డ వద్ద బ్యారేజ్ వద్దని చెప్పింది. ప్రాణహిత మీద బ్యారేజ్ కట్టొచ్చని సూచించింది. నిపుణుల కమిటీ- నివేదికను పక్కనపెట్టి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పణంగా పెట్టి మేడిగడ్డ వద్ద బ్యారేజ్ కట్టాలని నిర్ణయించారు.

ప్రాజెక్టుపై అప్పటి క్యాబినెట్ భేటీ-లో చర్చించలేదు. సీఎం నోటిమాట మేరకు కాంట్రాక్టులు ఇచ్చారు. ప్రజాధనం కాంట్రాక్టర్లకు ఇచ్చేందుకు విలువలను రివైజ్ చేశారు. మేడిగడ్డ నిర్మాణంపై అప్పటి నీటిపారుదల మంత్రి నిర్ణయం చట్టబద్ధం కాదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోను క్యాబినెట్ సమావేశంలో పెట్టలేదు. ఇంతపెద్ద ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం అవసరం.. తప్పనిసరి కూడా. క్యాబినెట్ ఆమోదం లేకుండా ప్రాజెక్టు నిర్మాణం చేయకూడదు. మేడిగడ్డ నిర్మాణానికి ఇచ్చిన జీవోలు 230, 231, నిర్మాణ అనుమతులు చట్ట వ్యతిరేకం. కాళేశ్వరం రూపకల్పన, నిర్మాణం, నిర్వహణ అన్నింటికీ కేసీఆర్ వ్యక్తిగతంగా బాధ్యుడని కమిటీ- పేర్కొంది'అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

## జర్నలిజంలో నైపుణ్యాలకే ప్రాధాన్యం


### మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్,ఆగస్ట్4:నైపుణ్యంతో కూడిన జర్నలిజాన్ని సమాజానికి అందించాలని తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ భవనంలో గిరిజన జర్నలిస్టులకు రెండు రోజులపాటు- శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టులు వృత్తితోపాటు- తమని తాము తీర్చిదిద్దుకుంటూ జర్నలిజంపట్ల ఆసక్తి కనబరిచేలా వార్తలు రాయాలన్నారు. అందులోభాగంగానే గిరిజన జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణా తరగతులు ఏర్పాటు- చేశామన్నారు. అదే విధంగా విడతల వారీగా ఈ జర్నలిస్టుల శిక్షణా తరగతులు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. సమాచార శాఖ అదనపు సంచాలకులు డి.ఎస్. జగన్ మాట్లాడుతూ, గిరిజన జర్నలిస్టులకు మీడియా అకాడమి శిక్షణా తరగతులు నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. నేను కూడా గిరిజన బిడ్డనే కాబట్టి ఈ విధంగా మిమ్మలను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అదే విధంగా శిక్షణలో పాల్గొంటున్న గిరిజన విలేకరులు మన గిరిజన జాతి ఔన్నత్యాన్ని చాటేలా కృషి చేయాలని కోరారు. శిక్షణా తరగతులలో ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు - మీడియా ధోరణులు, ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తల గురించి వివరించారు. దిశ ఎడిటర్ మార్కండేయ వార్తా కథనాలు - ప్రత్యేక కథనాలు ఎలా రాయాలో తెలియజేశారు. గిరిజన జర్నలిస్టులు అడవి బిడ్డలు కాబట్టి వారు ప్రత్యేక వ్యాసాలు రాయాలన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ గోవింద్ రెడ్డి నేర వార్తల సేకరణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చట్టాలపై అవగాహన ఉండాలని, వార్తలు సేకరించే ముందు నిజనిర్ధారణ చేసుకొని చేసుకుని వ్రాయాలని ఆయన సూచించారు, అలాగే నేర వార్తలు లలో చేయాల్సినవి చేయకూడనివి అంశాలపై క్లుప్తంగా వివరించారు. సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి సమాచార హక్కు చట్టం- 2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు, గిరిజన జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు గువ్వల
## బాలరాజు రాజీనామా



మహబూబ్‌నగర్,ఆగస్ట్4: భారత్ రాష్ట్ర సమితి పార్టీకి పెద్ద షాక్‌గా మాజీ ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు డా. గువ్వల బాలరాజు రాజీనామా చేశారు. సోమవారం తన పదవులు,

పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు- ప్రకటించారు. ఈ నిర్ణయం సులభం కాదని, ముఖ్యంగా ఐక్యత అవసరమైన ఈ సమయంలో బాధతో తీసుకున్న నిర్ణయమని ఆయన స్పష్టం చేశారు. మన నాయకత్వంలో నేర్చుకున్నాను, ఎదిగాను, సేవ చేసాను. పార్టీ ద్వారా లభించిన గుర్తింపు, గౌరవాన్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటానని గువ్వల తెలిపారు. అలాగే, నా మిషన్ మాత్రం కొనసాగుతుంది - చివరి వరుసలో ఉన్న వ్యక్తిని నిలబెట్టడం నా లక్ష్యం అని స్పష్టం చేశారు. గువ్వల బలరాజు తన రాజీనామా వెనుక ఎటు-వంటి నిందలు లేవని, కేవలం గౌరవం , కృతజ్ఞతతోనే పార్టీకి వీడ్కోలు చెబుతున్నానని చెప్పారు. 'ఇది బాధతో కూడిన రాజీనామా - కానీ పార్టీ పట్ల నా గౌరవం మారదఅని తుది వాక్యంలో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. ఈనెల 9న గువ్వల బాలరాజు బీజేపీలో చేరనున్నారు.

# ఉర్దూ మీడియం బాలికలకు స్కార్ఫ్ అందజేసిన ఉపాధ్యాయ దంపతులు

**మద్నూర్ / ఆగస్టు 04 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

కామారెడ్డి జిల్లా రాష్ట్ర సరిహద్దు మద్నూర్ మండల కేంద్రంలోకి త్రి సంఘమం తెలుగు, ఉర్దూ, మరాఠీ కలిగిన ఉన్నత పాఠశాలలోని ఉర్దూ మీడియం బాలికలకు ఉపాధ్యాయ దంపతులు జ్యోతి శివ శంకర్ వాగ్మారె స్కార్ఫ్ పంపిణి చేశారు. సోమవారం రోజున ఉర్దూ మీడియం పాఠశాలలో ఉన్నటువంటి సుమారు 100 మంది విద్యార్థినిల్లలకు 5 వేల రూపాయల ఖర్చు గల స్కార్ఫ్ పట్టిలు విద్యార్థినిల్లలకు అందజేశారు. ఉర్దూ మీడియం విద్యార్థినియులు ఉపాధ్యాయ దంపతులకు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. ఈ ఉపాధ్యాయ దంపతులు ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించడం జరిగింది. వీరి ఇద్దరికీ ప్రమోషన్స్ రావడం తో జ్యోతి వాగ్మారె (యల్. యఫ్. యల్ ) గా జుక్కల్ మండలంలోని కత్తల్ వాడి గ్రామ పాఠశాలలో విధులు నిర్వహించడం జరుగుతుంది. శివ శంకర్ వాగ్మారె ట్రాన్స్ఫర్ భాగంగా పక్కకు ఉన్నటువంటి బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ( ఎస్. ఏ - సోషల్ ) గా విధులు నిర్వహించడం జరుగుతుంది వీరి యొక్క 23 ఏళ్ళ ఉపాధ్యాయ సర్వీస్ లో ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు అవసరమగు వస్తువులు పంపిణి చేస్తూ మండలంలో ఒక ఆదర్శ సామజిక ఉపాధ్యాయ దంపతులుగా పేరు ప్రక్యత సాధించడం జరిగింది. సమావేశంలో ఉపాధ్యాయ దంపతులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువే విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను ఇష్టం, క్రమ శిక్షణ తో పాఠాలను వినాలని కోరారు. ఇంటికి వెళ్లినంక కొంత సమయం తీసి ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యంశాన్ని పునా వృత్తం చేసుకోవాలని కోరారు. చదువు పై ప్రత్యక ద్యాస ఒక లక్ష్యం ఏర్పార్చుకొని శ్రమించడం వలన భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించడం జరుగుతుందని తెలిపారు. మేము కూడా చిన్నపటి నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువు కొని ఉపాధ్యాయ వృత్తిలో స్థిర పడటం జరిగిందని తెలిపారు. ప్రత్యకంగా ఇంటి వద్దా టీవీలు, సెల్ ఫోన్ల నుండి ఆరు అడుగుల దూరంగా వాటికీ ఉండాలని కోరారు. మంచిగా చదివి ఉన్నత మార్కులు సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల యొక్క పేరు ప్రక్యత సాధించాలని కోరారు. ఉర్దూ మీడియం విద్యార్థినిల్లలకు స్కార్ఫ్ పంపిణి చేసిన



ఉపాధ్యాయ దంపతులకు పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి శివ శంకర్ వాగ్మారె కు శాలువా, పుష్ప గుచ్చం అందించి వారికి గౌరవ ప్రధాన సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల హెడ్ మాస్టర్ ఉమా, ఉపాధ్యాయులు శివాజీ, లక్ష్మణ్, అనిత, అంజూమ్, జినాథ్. విద్యార్థినియులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంతో మునిగిపోయిన పంట చేనులు.

## భారీగా నష్టం వాటిల్లిందని మొర పెట్టుకుంటున్న రైతులు

## సమస్యను వెంటనే పరిష్కరించాలని రైతుల ఆవేదన

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 4/అక్షరం న్యూస్ :-**

నేషనల్ హైవే 163 గ్రీన్ ఫీల్డ్,హైవే ఆనుకొని రైతుల పొలాలు పంటచేనులు వెంబడి వస్తున్నటువంటి వర్షపు నీరు గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డును ఆనుకొని ఉండడంతో భారీగా పంట చేలులలో వర్షపు నీరు నిలిచిపోతున్నాయని దాంతో వ్యవసాయ జీవనోపాధికి ఆటంకం కలుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం గ్రామ శివారులోని ఎన్ హెచ్ 163 గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షం కారణంగా హైవే రోడ్డు నిర్మాణానికి ఆనుకొని ఉన్న నాట్లు వేసిన పొలంతో పాటు ఇతర పంట చేనులు మునిగిపోయి తీవ్రంగా నష్టం వాటిల్లిందని,రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా అత్యంత ఎత్తుగా మట్టి పోయడం వలన పైనుండి వర్షం నీరు పొలాలలో చేనులలో వృధాగా నిలిచిపోయి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు తెలిపారు.ఆయా పంట క్షేత్రాల వద్ద రైతులకు ఉపయోగపడే విధంగా కల్వర్టులు ఏర్పాటు చేయాలని వర్షపు నీరు కల్వర్టుగుండా వెళ్తుందని తెలిపారు గతంలో రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందించిన కూడా ఎలాంటి స్పందన లేకపోవడం దురదృష్టకరమని ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు హైవే అధికారులు వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 4/అక్షరం న్యూస్ :**

-సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నరేష్ అన్నారు.మండలంలోని కోరుకొండ పల్లి గ్రామంలో సోమవారం ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దని,అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,యువత గంజాయి గుడుంబా డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,సైబర్ నేరాలు బాల్య వివాహాలు మూఢనమ్మకాలు రోడ్డు భద్రత నిబంధనలు పోలీస్ చట్టాల గురించి వివరించారు.ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ కాల్ చేసి మీకు లాటరీలు తగిలినాయి మీకు లోన్స్ ఇస్తామని తక్కువ ధరకే ఆన్లైన్లో వస్తువులు వస్తాయని అనేక రకాలుగా మోసాలు చేస్తున్నారు కాబట్టి అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని అనుమానం ఉన్నట్లయితే పోలీసువారి డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు.యువకులు మత్తు పదార్థాలకు బానిస కాకూడదని ఎవరైనా గుట్కాలు గంజాయి అమ్మినచో,వాహనదారులు రోడ్డుపై ప్రయాణం చేసినప్పుడు హెల్మెట్ సీటు బెల్టు ధరించాలని నిబంధనలను పాటించని వారికి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.




# కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన రాష్ట్రాల నికర రుణ పరిమితి వివరాలేంటి..?

## లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**ఖమ్మం ఆగష్టు 04 (అక్షరం న్యూస్)**

కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన రాష్ట్రాల నికర రుణ పరిమితి, గత ఐదేళ్లలో వాస్తవ రుణాల వివరాలేంటి..? అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా.. సోమవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. ఆఫ్- బడ్జెట్ రుణాలను సర్దుబాటు చేసేందుకు ప్రత్యేక యంత్రాంగ ఏర్పాటు వివరాలను కోరారు. దీనికి కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానమిచ్చారు. ఆర్థిక సంఘం సిఫార్సుల ఆధారంగా.. అన్ని రాష్ట్రాల వార్షిక నికర రుణ పరిమితి( ఎన్బిసి).. స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి ( జిఎస్ డి పి )లో ఒక శాతంగా నిర్ణయించినట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి తెలిపారు. కోవిడ్ -19 తర్వాత 2020-21 ఆర్థిక సంవత్సరానికి.. రాష్ట్రాల రుణ పరిమితిని రెండు శాతం పెంచినట్లు పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( ఆర్ బీ ఐ) మార్గదర్శకాల మేరకు రుణాల కేటాయింపు ఉంటుందని తెలిపారు. స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి ( జిఎస్ డిపి )లో రాష్ట్రాల వార్షిక నికర రుణ పరిమితి ( ఎన్బిసి).. 2020- 21 ఆర్థిక సంవత్సరంలో.. రాష్ట్రాలవారీగా వివరాలు తెలుపుతూ.. తెలంగాణకు 30, 102 కోట్లు, గత ఐదేళ్లలో అన్ని రాష్ట్రాల వాస్తవ బహిరంగ మార్కెట్ వివరాలు పేర్కొంటూ..2025 ఆర్థిక



సంవత్సరానికి సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి 56,209 కోట్లు, ఆఫ్ - బడ్జెట్ రుణాలకు సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి 2,697 కోట్ల కేటాయింపులు జరిగినట్లు వివరించారు.

# పశువుల షెడ్లల బిల్లులు చెల్లించండి

## ప్రభుత్వానికి రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ విజ్ఞప్తి

**ఖమ్మం ఆగష్టు 04 (అక్షరం న్యూస్)**

గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు తో నిర్మించుకున్న పశువుల షెడ్లు ల బిల్లులు చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ తెలంగాణ రాష్ట్ర పాడి రైతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లులు సోమవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా పశువులుకోసం షెడ్లు నిర్మాణం చేసుకోండని పశువుల రైతులు చెప్పిన అధికారులు నిర్మించుకున్న షెడ్లు బిల్లులు ఇప్పించమని ప్రభుత్వం నుంచి నిధులు రాలేదని చెప్పడంతో పశువుల షెడ్లు నిర్మించుకున్న కొణిజర్ల, జిల్లా వ్యాప్తంగా పశువుల రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పశువుల షెడ్లు బిల్లులును ప్రభుత్వాల నుంచి ఇప్పించాలని కలెక్టర్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా సమితి తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు మునిగ కోటేశ్వరరావు రైతులు అడపా భాస్కరరావు ,కె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



## నూతన కార్యవర్గం ఎన్నిక



**కరీంనగర్, తిమ్మాపూర్ ఆగస్టు 04 (అక్షరం న్యూస్)**

మానకొండూర్ మండలం చెంజర్లలోని మేదరి సంఘ భవనంలో సంఘ జిల్లా,మండల ఎన్నికల కమిటీ ఆధ్వర్యంలో మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.మండల అధ్యక్షునిగా ఏకుల శ్రీనివాస్ తండ్రి నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా కొంటు సంపత్, కోశాధికారిగా శనిగరపు మల్లేశం, ప్రచార కార్యదర్శిగా ఏకుల హరికృష్ణ, ఉపాధ్యక్షుడిగా కొంటు లక్ష్మణ్ కార్యవర్గ సభ్యులుగా ఏకుల వెంకటేష్,మొలుగూరి కొంరయ్య, రాపాల హనుమండ్లు, మొలుగూరి వేణు, ఏకుల లత, ఏకుల శ్యామల ఎన్నికైనట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలిపి రెడ్డి లచ్చయ్య,జిల్లా అధ్యక్షులు మదిరే రవీందర్ మాట్లాడుతూ...రాబోయే తరానికి ఆదర్శంగా నిలిచి సంఘ బలోపేతానికి సభ్యులందరూ పాటుపడాలని, స్థానికంగా భేదాభిప్రాయాలు రాకుండా అందరూ కలిసి మెలిసి జిల్లాలోని సంఘాల్లో మానకొండూర్ సంఘాన్ని ఆదర్శ తీర్చిదిద్దాలని ఆశిస్తూ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ఎన్నికల కన్వీనర్ మొలుమూరి రమేష్,మండల కన్వీనర్ ఏకుల నర్సింగ్,మండల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం...




**కరీంనగర్, తిమ్మాపూర్ ఆగస్టు 04 (అక్షరం న్యూస్)**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నల్లగొండలో గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ప్రతి గ్రామంలోని మహిళలకు నెలరోజులపాటు ఉచిత కుట్టు శిక్షణను ఏర్పాటు చేస్తున్న క్రమంలో మొదటి బ్యాచ్ అలుగునూరు, రెండవ బ్యాచ్ నుస్తులాపూరులో పూరై నల్లగొండలో మూడవ బ్యాచ్ ను ప్రారంభించామని, శిక్షణానంతరం నాణ్యమైన కుట్టు మిషన్లను సబ్సిడీపై అందజేస్తున్నట్లు సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ సుజాత తెలిపారు. కార్యక్రమంలో మండల వాలంటరీ శిక్షకురాలు కాత రజిత, మహిళా సంఘాల సి.ఏ మార్క కవిత, మహిళలు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ సింగిల్ క్యారమ్స్ లో హ్యాట్రిక్ సాధించిన ఎం నరసయ్య





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్ట్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్ టి పి సి మాజీ ఉద్యోగి ఎం నరసయ్య సీనియర్ సిటిజన్స్ క్యారం ఛాంపియన్షిప్ సింగిల్స్ లో వరుసగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించారు నిషా స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఏఎస్ రావు నగర్ సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ సిటిజన్స్ క్యారమ్స్ పోటీల్లో ఎం నరసయ్య వరుసగా టైటిల్ సాధిస్తున్నారు. గత సంవత్సరం ప్రారంభమైన సీనియర్ సిటిజన్స్ పోటీలలో మొదటిసారి విజయం సాధించిన నరసయ్య రెండోసారి మూడోసారి కూడా టైటిల్ గెల్చుకున్నారు ఈనెల ఒకటి రెండు తేదీల్లో జరిగిన పోటీల్లో ప్రత్యర్థులను లీగ్ దశలో ఓడిస్తూ ఫైనల్లో వరుసగా రెండు స్టేట్ టూ తో గెలుపొందారు. విజయం సాధించడం పట్ల క్రీడాకారులు వేముల కృష్ణయ్య సాదిక్ వివి రావు నరేందర్ విక్టర్ పల్లె శంకరయ్య ఆర్ బాబురావు రాజశేఖర్ బేగంపేట రాజయ్య శేషగిరి డెక్కు శ్రీనివాస్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## నేడు వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల స్థాయి సమావేశం విజయవంతం చేయాలి



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 04(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల స్థాయి సమావేశం నేడు 05 , 08, 25 న నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న వికలాంగులంతా భారీ ఎత్తున హాజరై సమావేశం విజయవంతం చేయాలని ఒక ప్రకటనలు గుంపుల గ్రామ వికలాంగుల గ్రామ శాఖ అధ్యక్షులు తిప్పారం సంపత్ తెలిపారు

# కొత్తగూడెంలో కోలాహలంగా అభివృద్ధి పనుల జాతర.

**ఒక్కరోజే రూ.665.81కోట్ల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సావాలు.**
**ఆదర్శ నియోజకవర్గాల నిలిపేందుకు అనునిత్యం తపిస్తున్నా .**
**రహదారులు, ప్రజలకు మౌలిక వసతులు కల్పించేవరకు విశ్రమించను.**
**అభివృద్ధి పనుల నాణ్యతాలోపం, జాప్యాన్ని సహించబోను.**
**పనులు త్వరితగతిన పూర్తిచేయించే బాధ్యత అధికారులకే .**
**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.**









భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం/చుంచుపల్లి/సుజాతనగర్ / ఆగస్టు 4/ అక్షరం న్యూస్ – : కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు జాతరను తలపించాయి. మూడు మండలాల పరిధిలో ఎన్ఆర్ఈజిఎస్, సిఆర్ఆర్, ఎస్సిపి, డిఎంఎఫ్టి, వివిధ సంస్థల సిఎస్ఆర్ నిధులు రూ.665.31కోట్లు మంజూరు కాగా ఈ నిధులతో పూర్తయిన పనులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సోమవారం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు. కొత్తగూడెం పట్టణంలో జెన్కో సిఆర్ఆర్ నిధులు రూ.కోటితో నిర్మించనున్న బిసి బాలికల భవన సముదాయాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ఒక్కరోజే 103 పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరిగాయని, లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని సాటివారిగూడెం, చాతకొండ, హమాలీ కాలనీ, సంజయ్ నగర్, అశోక్ నగర్ పంచాయతీల్లో రూ.414.5కోట్లు, చుంచుపల్లి మండలంలో రూ.64లక్షలు, సుజాతనగర్ మండలంలో రూ.87.37లక్షలతో సిసి రోడ్లు, డ్రైన్లు, కమ్యూనిటీ హాళ్లు, ప్రభుత్వ భవనాలు, వాటర్ ట్యాంకుల ప్రారంభోత్సావాలు, శంకుస్థాపనలు చేశామని తెలిపారు. రాష్ట్రంలోనే కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపేందుకు తపిస్తున్నాని, ప్రజలకు మౌలిక వసతులు కల్పించేవరకు విశ్రమించబోనని స్పష్టం చేశారు. గ్రామాలు, బస్తీల్లో అభివృద్ధి నిధుల కేటాయింపులో ఎలాంటి వ్యత్యాసం ఉండబోదని, ప్రాధాన్యతా క్రమంలో నిధులు కేటాయించి అభివృద్ధి చేపడుతున్నామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా లోపం, జాప్యాన్ని సహించబోనని, దీనికి అధికారులే బాధ్యత వహించాలన్నారు. పనులు నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని, పూర్తయిన పనుల నిర్వహణ బాధ్యత మున్సిపల్, గ్రామపంచాయతి, ఇతర ప్రభుత్వ శాఖలదేనన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, సొసైటీ చైర్మన్ హన్మంతరావు, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, ఈఈ వెంకటేశ్వర్ రావు, బిసి వెల్ఫేర్ ఆఫిసర్ ఇందిర, పంచాయతిరాజ్ డిఈ రామకృష్ణ, ఏఈ శివలాల్, మిషన్ భగీరథ అధికారులు, విద్యుత్ శాఖా, ఐటిసిఏ అధికారులు, వ్యవసాయ శాఖ, నాయకులు చంద్రగిరి శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్, సత్యనారాయణాచారి, నేరెళ్ల రమేష్, నేరెళ్ల శ్రీనివాస్, జగన్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, మిర్యాల రాము, జనార్దన్ రెడ్డి, పెద్దబాబు, లక్ష్మీపతి, మునిగడప వెంకటేశ్వర్లు, పద్మ, నగేష్, రమేష్, తూముల శ్రీనివాస్, లగడపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఆగస్టు 4 /అక్షరం న్యూస్ –:**

కరకగూడెంలోని కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కలెక్టర్ పాఠశాల లోని తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, వంటగది మరియు మరుగుదొడ్లను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులతో మమేకమై వారికి అందుతున్న సదుపాయాలు విద్య బోధన ఏమైనా సమస్యలు ఉన్నాయా? మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? పాఠ్యాంశాలపై పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో బాలికలకు సమగ్ర విద్యను అందించడంలో కస్తూరిబా బాలికల విద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. విద్యార్థులకు నాణ్యమైన వసతులు, భద్రతా ప్రమాణాలు, ఆరోగ్యకరమైన ఆహారం కల్పించాల్సిన బాధ్యత మనపై ఉంది. ప్రతి విద్యార్థి చదువులో ఉన్నత స్థాయికి చేరేందుకు అవసరమైన పరిసర వాతావరణం పాఠశాలలో ఉండాలి. మౌలిక వసతుల కల్పనలో రాజీ ఉండరాదు కలెక్టర్ స్పష్టం చేశారు.పరిసరాలు పరిశుభ్రత తప్పకుండా పాటించాలి. మరియు విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనం అందించాలి అని ఆదేశించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు.పాఠశాల ఆవరణలో మునగ, కరివేపాకు, ఉసిరి మొక్కలను విస్తృతంగా నాటాలన్నారు. విద్యార్థులకు ఔషధ మొక్కలు పై అవగాహన కల్పించాలని అన్నారు.పాఠశాలల్లో మురుగునీరు బయటకు వెళ్లేందుకు వీలుగా డ్రైనేజీ నిర్మించాలని దీనివల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారని కలెక్టర్ దృష్టికి ఉపాధ్యాయులు తీసుకురాగా డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ కరకగూడెంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నవోదయ పాఠశాలలో ఏర్పాటుచేసిన తరగతి గదిలు, మరుగుదొడ్లు ఇతర మౌలిక సదుపాయాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వ్యత్యా



సంవత్సరంలో నవోదయ పాఠశాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.పరిశీలనలో కలెక్టర్ వెంట మండల విద్యాశాఖ అధికారి మంజుల, తాసిల్దార్ ఘంటా ప్రతాప్, డిప్యూటీ తాసిల్దార్ కాంతారావు, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, ఆర్ ఐ కృష్ణ ప్రసాద్ మరియు ఏఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో నూతన బ్లడ్ బ్యాంక్ ప్రారంభం...

రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్..

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఆగస్టు 4 / అక్షరం న్యూస్ –

మణుగూరులోని వంద పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన రక్త నిల్వ కేంద్రం సోమవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, రిబ్బన్ కటింగ్ చేసి, బ్లడ్ బ్యాంక్ లో ఏర్పాట్లను పరిశీలించారు . రక్త నిల్వ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం కలెక్టర్ స్వయంగా రక్తదానం చేసి ప్రజలకు రక్తదానంపై అవగాహన కల్పిస్తూ ఆదర్శంగా నిలిచారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.."రక్తదానం అంటే ప్రాణదానం, మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ఇతరరికి జీవం పోసే వరంగా మారుతుంది. గర్భిణీలు, తలసీమియా, సికిల్ సెల్, అనీమియా వంటి వ్యాధులతో బాధపడేవారు, ప్రమాదాల వల్ల గాయపడిన వారు రక్తానికి ముఖ్యంగా ఆధారపడుతారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సంవత్సరంలో కనీసం రెండు సార్లు రక్తదానం చేయాలిఅని పిలుపునిచ్చారు.రక్తదానం చేయడం ద్వారా రక్తహీనతతో బాధపడే గర్భిణీలు, తల సేమియా, సికిల్ సెల్, అనీమియా, వంటి రోగులకు మరియు ప్రమాదాల్లో గాయపడిన వారికి ఈ రక్తం ప్రాణ రక్షణగా మారుతుంది అన్నారు.
మణుగూరులో ఈ రక్త నిల్వ కేంద్రం ఏర్పాటు కావడం ద్వారా, అత్యవసర పరిస్థితులలో పేషెంట్లకు రక్తాన్ని సమీపంలోనే అందుబాటులోకి తేవచ్చు. ఇప్పటి వరకు రక్త అవసరాల కోసం ఖమ్మం, భద్రాచలం తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇకపై అది అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన స్ఫూర్తితో డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు, ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ సునీల్ మరియు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ముందుకు వచ్చి రక్తదానం చేశారు. సందర్భంగా 20 మంది రక్తదానం చేశారు. నూతనంగా ప్రారంభించిన రక్తనిల్వ కేంద్రానికి సరిపడా రక్త నిల్వల కోసం ఈ రక్తాన్ని ఉపయోగిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, మరియు శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ఐఎన్టియుసి ధ్యేయం ...రజాక్

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఆగస్టు 4 /అక్షరం న్యూస్ –:

లిస్థానిక సత్తుపల్లి పట్టణంలో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి ఐఎన్టియుసి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ పాల్గొన్నారు. వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న పలు అంశాలపై సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం గోదావరిఖనిలో కోర్ కమిటీ సమావేశం జరిగిందని తెలియజేశారు. అందులో ముఖ్యంగా ఉద్యోగుల సొంత ఇంటి కల , పెర్క్ పై ఆదాయపన్ను రాయితీ , సూటబుల్ జాబ్ ఇతర పలు సమస్యలపై చర్చించారని తెలియజేశారు. సింగరేణి లో గుర్తింపు సంఘం ఏఐటియుసి విఫలం అయిందని తెలియజేస్తూ సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఐఎన్టీయూసీ యూనియన్ పోరాటం చేస్తుందని తెలియజేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఈనెల ఏడో తారీఖున ఐఎన్టీయూసీ నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలపాలని తెలియజేశారు. అదేవిధంగా 14 వ తారీకు రోజున జి.ఎం కార్యాలయం ముట్టడికి ఐఎన్టీయూసీ నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలియజేశారు. కార్మికుల పక్షాన అప్పుడు ఐఎన్టీయూసీ యూనియన్ పోరాటం చేస్తుందని తెలియజేస్తూ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ యూనియన్ పోరాటం చేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు పోశం శ్రీనివాస్ , అశ్వక్ , మల్లారపు కొమరయ్య , సీతారామరాజు , రామారావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసీ ) , పోగుల నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ) అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు , ఐ.ఎన్.టి.యు.సి వివిధ కమిటీ నాయకులు , ముఖ్య నాయకులు , కార్యకర్తలు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని తెలియజేసారు.



## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఆగస్టు 4 / అక్షరం న్యూస్ –

సోమ వారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా సోమవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపరింటెంట్ రంగ ప్రసాద్ మరియు ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ కార్యక్రమానికి బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు

**చర్లపల్లి స్టేషన్ లో వీడ్కోలు పలికిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు.**



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఆగస్టు 4 / అక్షరం న్యూస్ –**

టీపీసీసీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున బయలుదేరుతున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు సెండాఫ్ ఇచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 5, 6, 7 తేదీల్లో ఢిల్లీలో జరిగే 'చలో ఢిల్లీ' కార్యక్రమం ద్వారా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బీసీ నాయకులు సోమవారం చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ప్రత్యేక రైలులో బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల అమలు కోసం ముందుకు రావాల్సిన రాజకీయ పార్టీలు రెండు నాలుకల ధోరణి అవలంబించడం సిగ్గుచేటని, కాంగ్రెస్ పార్టీ 42% రిజర్వేషన్ లు ఇస్తామంటే బిజెపి పార్టీ మద్దతు ఇవ్వకుండా మోసం చేస్తుందని పార్లమెంట్ సమావేశంలో బిల్లును ప్రవేశ పెట్టాలని లేకపోతే రాబోయే రోజులు బీసీ లు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన 42% బీసీ ల రిజర్వేషన్ ల బిల్లు ను అమలు అయ్యే వరకు కలిసికట్టుగా ముందుకు సాగాలని ఇందుకు పార్టీలకు అతీతంగా బీసీ నాయకులకు పిలుపునిచ్చారు.

## విద్యాశాఖ అధికారి డి ఈ ఓ కి సమ్మె నోటీసు ఇచ్చిన మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఆగస్టు 4 / అక్షరం న్యూస్ –

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి డి ఈ ఓ మేడం కి తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఏఐటి యు సి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 6 తేదీల్లో జిల్లా కేంద్రాలలో నిరసన తెలుపుతూ సెప్టెంబరు ఒకటి నుండి నెరవేదిక సమ్మె నోటీసు జిల్లా అధికారి కి అందజేయడం జరిగింది మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్ విజయలక్ష్మి మండల కార్యదర్శి ఎండోరి ప్రభావతి కమిటీ సభ్యులు మౌనిక లక్ష్మి శ్రీలత తదితరులు పాల్గొన్నారు..

## పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలి.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఆగస్టు 4 / అక్షరం న్యూస్ – బీ కొత్తగూడెం కార్పొరేషన్ పట్టణ పరిధిలోని అన్ని డివిజన్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టి పారిశుధ్యన్నే మెరుగుపరచాలని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కమిషనర్ సుజాతకి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. సోమవారం స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో పలు సమస్యలపై వినతి పత్రం అందించిన సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జములయ్య మాట్లాడుతూ ప్రజలు ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులతో బాధపడుతున్నారని, అధ్వాన్నంగా ఉన్న పారిశుధ్యం మెరుగుపరిచి అన్ని డివిజన్లో దోమమందును, దోమల పొగను పిచికారి చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని తెలిపారు. అలాగే వీధి దీపాలు సమస్య ఉన్నదని తక్షణమే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని డివిజన్లో కుక్కలు, కోతుల సమస్య చెప్పలేని స్థితిలో ఉన్నాయని ఈ సమస్యపై వాటి నివారణ కోసం చర్యలు తీసుకోవాలని వివరించారు. అలాగే ఆగిపోయిన చెత్త వాహనాలు అన్నింటిని రిపేర్ చేయించి వాటిని ఉపయోగంలోకి తీసుకురావాలని కోరారు. అలాగే భగీరథ పైప్లైన్ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో కాలువలు కూలిపోయి కాలువల్లో నీళ్లు ఆగి మునిగిపోయి అధ్వాన్నంగా ఉన్నాయని తక్షణమే కాలువలను పునరుద్ధరించి ఆయా ప్రాంతాల్లో పరిశుద్ధాత్మ మెరుగుపరచాలని కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు. వినోద్ పత్రం అందించిన వారిలో కొత్తగూడెం సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు మునిగడప వెంకటేశ్వర్లు, పిడుగు శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, వన్ టౌన్ సహాయ కార దర్శి కోలాపూర్ ధర్మరాజు ,3 టౌన్ సిపిఐ కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ ,సహాయ కార్యదర్శులు సత్యనారాయణ చారి, బోయిన విజయ్ కుమార్, నాయకులు అజీజ్ తదితరులు పాల్గొన్నారు.



# అంతర్ జిల్లా దొంగ అరెస్ట్

**•చాకచక్యంగా దొంగను పట్టుకున్న పోలీసులు**
**•కేసును చేదించిన పోలీస్ అధికారులను అభినందించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**

కరీంనగర్/చిగురుమామిడి/ఆగస్టు 4 (అక్షరం న్యూస్)

కమిషనరేట్ పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడిన నిజామాబాద్ జిల్లా, కమ్మరపల్లి గ్రామానికి చెందిన ప్రస్తుతం ఏసపల్లి ఆర్మూర్ మండలంలో నివాసముంటు న్నటేకు చిరంజీవి (22) అనే అంతర్ జిల్లా దొంగను సో మవారం పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి నుండి భారీ మొత్తంలో దొంగిలించిన బంగారు, వెండి ఆభరణాలు, నగదు, కారును స్వాధీనం చేసుకున్నారు. సీపీ గౌస్ ఆలం తెలిపిన వివరాల ప్రకారం టేకు చిరంజీవిహార్వె స్టర్ డ్రైవర్గా పనిచేస్తూ జల్సాలకు అలవాటు పడి సులు వుగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఇతను పగలం తా, తాళం వేసిన ఇళ్లను గుర్తించి, రాత్రిపూట చోరీలకు పాల్పడ్డాడు. తన మారుతి ఫ్రాంక్స్ కారులో కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లోని వేర్వేరు గ్రామాల్లో దొంగత నాలు చేసినట్లు అంగీకరించాడు. నిజామాబాద్ జిల్లా, వేల్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పచ్చల నడ్కుడ గ్రామంలో తాళం వేసిన ఇంట్లో సుమారు 66 గ్రాముల బంగారం దొంగిలించాడు. ఈ బంగారాన్ని తన తండ్రి గంగ సాయిలు సహాయంతో నందిపేటలోని బంగారు నర్సయ్య అనే వ్యక్తికి విక్రయించాడు. కరీంనగర్ జిల్లా లోని గన్నేరువరం మండలంలో ఒక ఇంట్లో పావుతు లం బంగారు గొలుసు, 4 తులాల వెండి గొలుసులు, రూ. 5 వేల నగదు చోరీ చేశాడు. రామడుగు మండలంశానగర్ గ్రామంలో 5 తులాల బంగారు హారం దొంగి లించాడు. మానకొండూరు మండలం గంగిపల్లి గ్రామంలో ఒక తులం బంగారు చైన్, 6 తులాల వెండి, 30వేల నగదు ఎత్తుకుపోయాడు. తిమ్మాపూర్




మం డలం పోరండ్ల గ్రామంలో ఏకంగా మూడు ఇళ్లలో చోరీలకు పాల్పడి సుమారు 2.75 తులాల బంగారం, 20 తులాల వెండి, రూ. 1,65,000 నగదు దొంగిలించాడు. చిగురుమామిడిమండలం బొమ్మనపల్లి గ్రామంలో ఒక బంగారు షాపుతో సహా మూడు చోట్ల దొంగతనం చేసి సుమారు 5.5 తులాల బంగారం, 90 తులాల వెండి చోరీ చేశాడు. గన్నేరువరం మండలం, చీమలకుంటపల్లి గ్రామంలో 3 తులాల బంగారం, 25 తులాల వెండిచోరీ చేశాడు. చిరంజీవి నుండి దొంగసొత్తుకొనుగోలు చేసిన, నిజామాబాద్ జిల్లాలోని నందిపేట మండలకేంద్రంలో బంగారు షాపు నడుపుకొని జీవిస్తున్న కొండూరు గ్రామానికి చెందిన బంగారు నర్సయ్యను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు నిందితుల నుండి 18 తులాల బంగారం, 164 తులాల వెండి, రూ. 1,00,000 నగదు, ఒక మొబైల్ ఫోన్, దొంగతనాలకు ఉపయోగించిన మారుతి ఫ్రాంక్స్ కారు, ఇనుప రాడ్లు, గ్లాజులు వంటి పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించడంలో కృషి చేసిన ఏసిపి వెంకటస్వామి, సి.సి. ఎస్ ఏసిపి జాన నర్సింహులు, తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్, సి.సి. ఎస్. ఇన్స్పెక్టర్ ప్రకాష్, ఎల్.ఎం.డి. ఎస్సై శ్రీకాంత్, క్రైమ్ పార్టీ కానిస్టేబుల్ నరేష్, జైపాల్, సీసీఎస్ కానిస్టేబుళ్లు రాజశేఖర్ వేణుగోపాల్, అనిల్, అవినాష్లను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభినందించి, రివార్డ్ అందజేశారు.






## నూతన బాధ్యతలు స్వీకరించిన ఏపిఎం సంపత్



ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 04(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని మల్లికార్జున మండల సమైక్య సంఘం ఏపీఎంగా పనిచేసిన లతా మంగేష్కర్ బదిలీపై వెళ్లగా పెద్దపల్లి మండలంలో ఏటీఎం గా విధులు నిర్వహించిన సంపత్ బదిలీపై ఓదెలకు రావడం జరిగింది సోమవారం నూతన అసిస్టెంట్ ప్రాజెక్టర్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన సంపత్ ఈ సందర్భంగా నూతనంగా వచ్చిన ఏపీఎం సంపత్ కు స్వాగతం పలికి ఘనంగా సన్మానించిన సీసీలు మారెల శ్రీనివాస్ విజయ కొమురయ్య మల్లయ్య రాజకుమారి అకౌంటెంట్ భవాని సిస్టమ్ ఆపరేటర్ పవన్ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి న మ్రీణాల్ శ్రేష్ట



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగస్టు 4 /అక్షరం న్యూస్ : సోమవారం నాడు సబ్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించడానికి భద్రాచలం విచ్చేసిన మ్రిణాల్ శ్రేష్ట ఐఏఎస్ ను ఐటీడీఏ ప్రాంగణంలోని హౌసింగ్ గెస్ట్ హౌస్ లో భద్రాచలం ఆర్డీవో కార్యాలయం సిబ్బంది ఆయనను స్వాగతం పలికారు. అనంతరం భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు నుండి సబ్ కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్నారు. సబ్ కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న మ్రీణాల్ శ్రేష్టను దామోదర్ రావు మరియు తాసిల్దార్ ఆయనను ఘనంగా సన్మానించారు. సబ్ కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ బీహార్ రాష్ట్రానికి చెందిన నేను శిక్షణ కలెక్టర్గా ఖమ్మం జిల్లాలో పనిచేసిన అనుభవం ఉన్నదని, సబ్ కలెక్టర్ కార్యాలయం పరిధిలోని మండలాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏ సమస్యనైనా తన వంతుగా పరిష్కరించడానికి కృషి చేస్తానని, అందుకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో పనిచేయుచున్న సిబ్బంది తనకు సహాయ సహకారాలు అందించి, కార్యాలయానికి వచ్చే గిరిజనుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించే విధంగా అందరం ఐకమత్యంగా పనిచేద్దామని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, కార్యాలయం సిసి/వీఆర్వో రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు బంగార పతకాలు సాధించిన సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివిశంకర్ రావు




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం :ఆగస్టు 4 /అక్షరం న్యూస్ : సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి. ఆగస్టు 2వ తారీఖు నుండి ఆగస్టు 7 వరకు కేరళలో నిర్వహించే జాతీయస్థాయి మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీస్టైల్ జిమ్ కు చెందిన డివి శంకర్రావు అనే 73 సంవత్సరాల క్రీడాకారుడు బైపాస్ సర్జరీ అయినా కూడా లెక్కచేయకుండా 6 నెలల ఆనతి కాలంలోనే జిల్లా రాష్ట్రస్థాయిలో బంగారు పతకాలు సాధించడమే కాకుండా జాతీయస్థాయిలో 83 కేజీల విభాగంలో నాలుగు బంగారు పతకాలు సాధించడం జరిగింది. స్క్వాట్స్ విభాగంలో 60 కేజీలు బరువెత్తి బంగారు పతకం, మరియు బెంచ్ ప్రెస్ విభాగంలో 60 కేజీల బరువెత్తి బంగారు పతకం , మరియు డెడలిఫ్ట్ విభాగంలో100 పేజీల బరువెత్తి బంగారు పతకం ఈ మూడు కలిపి 220 కేజీల బరువెత్తి టోటల్ మొత్తం మీద కూడా కలిపి మరో బంగారు పతకం రావడం చేత తెలంగాణ రాష్ట్రానికి నాలుగు బంగారు పతకాలు తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా డివిశంకర్ రావు మాట్లాడుతూ నన్ను అతి తక్కువ ఆరు నెలల ఆనతి కాలంలోనే బైపాస్ సర్జరీ అయినప్పటికీ దాన్ని దృష్టిలో ఉంచుకొని కూడా నాకు కటోర శిక్షణ ఇచ్చినటువంటి కోచ్ జివి రామిరెడ్డి కి మరియు మరో ఇంటెన్సివ్ ట్రైనర్ అయినటువంటి డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ కి దీనికి సహాయ సహకారాలు అందించిన మహంతి వెంకటకృష్ణాజీకి గుగులోతు శోభన్ నాయక్ కు మరియు శ్రీగాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం, భద్రాద్రి కళాభారతి, వాకర్స్ అసోసియేషన్, మరియు పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, తనకు సహకరించిన యావత్ ప్రజానీకానికి, ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసినారు.

# గ్రామ గ్రామాన బీజేపీ జెండా ఎగరవేయాలి

**•ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిజెపి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి**
**• బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ఎస్ ప్రభాకర్**

కరీంనగర్/ చిగురు మామిడి/ఆగస్టు 4 (అక్షరం న్యూస్)

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి గ్రామగ్రామాన బీజేపీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత తీసుకోవాలని,హుస్నాబాద్ గడ్డ మీద బీజేపీ జెండా ఎగురవేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఉప్పల్ మాజీఎమ్మెల్యే ఎన్ వి ఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు.సోమవారం చిగురుమామిడి మండలం చిన్నముల్కనూర్ లో హుస్నాబాద్ నియోజకవర్గం స్థాయి స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుగ్రాల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో నే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని,గ్రామాలలో జరిగే అభివృద్ధికి నిధులు కేంద్రం నుండే వస్తున్నాయన్నారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ మోడీ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో పేదలకు ఉపాధి కల్పిస్తున్నారని,పేదలు ఆకలితో అలమటించకుండా కరోనా సమయం నుండి



ఉచితంగా బియ్యం ఇవ్వడంతో పేదరికం తగ్గుముఖం పట్టిందన్నారు.కాంగ్రెస్ పార్టీ బూటకపు హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు 42శాతం బీసీ రిజర్వేషన్ లో ముస్లిం లను కలిపి మళ్లీ మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ అంటేనే మోసం అని ప్రజలు కాంగ్రెస్ ను నమ్మవద్దని అన్నారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని 10వ తరగతి పిల్లలకు ఉచిత సైకిళ్ళు పంపిణీ చేస్తున్నారని,రోడ్లు,మంచి నీటి బోర్లు,జిమ్ములు,వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి ప్రజల అవసరాలు తీర్చుతున్నారని అన్నారు.కమ్యూనిటీ హాల్ లు,దేవాలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని చెప్పారు.నరేంద్ర మోదీ,బండిసంజయ్ చేస్తున్న కృషి బిజెపి పార్టీ విధానాలను ప్రజలకు వివరించి బీజేపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు దురిశెట్టి సంపత్,వీరమల్ల రవీందర్ రెడ్డి,బొమ్మగాని సతీష్,మాచర్ల కుమార్,ఖమ్మం వేంకటేశం,వెల్దండి రాజేంద్రప్రసాద్,కుడుతడి చిరంజీవి ,ఎర్రగొల్ల శ్రీనివాస్,వీరాచారి,పోలోజు సంతోష్,భూక్యా సంపత్ నాయక్,రామంచ మహేందర్,జాలిగాం రమేష్,దెంచనాల శ్రీనివాస్,శ్రీ రామోజు శ్రీనివాస్,మంతుర్తి శ్రీకాంత్ తోపాటు 7మండలాల నుండి కార్యకర్తలు, నాయకులు,పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు తప్పకుండా అందించడానికి కృషి చేస్తామని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు.**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 4 /అక్షరం న్యూస్ : గిరిజన దర్బార్ లో అర్జీలు సమర్పించడానికి వచ్చే ఆదివాసి గిరిజనులు వారికి సంబంధించిన గుర్తింపు పత్రాలతో పాటు వారి సమస్యలు అర్థమయ్యే విధంగా లిఖితపూర్వకంగా రాసి దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు తప్పకుండా అందించడానికి కృషి చేస్తామని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు.

సోమవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి,తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ ,అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా యూనిట్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈరోజు గిరిజన దర్బార్ లో గిరిజనులు సమర్పించిన అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, భూసమస్యలు,కిరాణాషాపులు ,ఫ్యాన్సీ స్టోర్లు రుణాల కొరకు, ట్రై కార్ ద్వారా లభించే సబ్సిడీ రుణాల కొరకు, సౌర విద్యుత్ కనెక్షన్లు ఇప్పించుట కొరకు కరెంటు, బోరు మోటారు ఇప్పించుట కొరకు,జీవనోపాధి పెంపొందించుకోవడానికి స్వయం ఉపాధి రుణాలు ఇప్పించుట కొరకు, గిరిజన గ్రామాలలో కరెంటు సౌకర్యం కొరకు, ఒంటరి మహిళ, వితంతు మహిళ ప్రోత్సాహాల కొరకు ,గిరిజన రైతులకు రైతుబంధు రుణాలు ఇప్పించుట కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పెంపొందించుకోవడానికి శిక్షణలు ఇప్పించుట కొరకు, గురుకుల పాఠశాలలో అడ్మిషన్ ఇప్పించుట కొరకు, పైచదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, గురుకుల పాఠశాల, ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించుట కొరకు, నూతనంగా చేపల సొసైటీలు ఏర్పాటు కొరకు గిరిజనులు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేయుచున్న ఏఎన్ఎంలు పెండింగ్ జీతాలు ఇప్పించుట కొరకు, అశ్వరావుపేట మండలం కొత్త గుండాల గ్రామానికి చెందిన బాలరాజ్ రైతుబంధు రుణాలు ఇప్పించుట కొరకు, ములకలపల్లి మండలం మాదారం గ్రామానికి చెందిన రమణ పోడుపట్టాలలో పేర్లు మార్పు కొరకు, చర్ల మండలానికి చెందిన నాగరాజు బొలెరో వాహనం శాంక్షన్ లెటర్ ఇప్పించుట కొరకు, దమ్మపేట మండలం గురువాయగూడెం గ్రామానికి చెందిన కమలకుమారి ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇప్పించుట కొరకు, జూలూరుపాడు మండలం గుండురేవు గ్రామానికి చెందిన శ్రీనివాసరావు తన వ్యక్తిగత భూ సమస్యలు పరిష్కరించుట కొరకు, ఇల్లందు మండలం మిర్యాలగూడెం గ్రామానికి చెందిన అరుణ తమ పొలంలో బోరుబావి తవ్వించుట కొరకు, కొణిజర్ల మండలానికి చెందిన సంతోష్ కుమార్ ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలలో సిఆర్టి ఉద్యోగం ఇప్పించుట కొరకు, చంద్రుగొండ మండలం తనుజారం గ్రామానికి చెందిన లిఖిత పై చదువులకు ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు.

గిరిజన దర్బార్ లో దాదాపు 150 పైగా దరఖాస్తులు వచ్చాయని, గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకంగా ఆన్లైన్లో నమోదు చేసి, విడతల వారీగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్ సి ఓ గురుకులం అరుణ కుమారి, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఏ డి ఎం హెచ్ ఓ సైదులు,ఎస్ ఓ భాస్కర్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, పి వి టి జి అధికారి రాజారావు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, జేడీఎం హరికృష్ణ , సిబ్బంది భార్గవి, చలపతి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హక్కుల కోసం పోరాడిననేత శిబూ సోరెన్

- **జార్ఖండం ఉద్యమంతో స్వరాష్ట్రం సాధించుకున్ననేత**
- **ప్రజల్లో చిరస్థాయిగా నిలిచి పోయిన గిరిజన నాయకుడు**



రాంచి,ఆగస్ట్4(అక్షరం న్యూస్ :

శిబూ సోరెన్ ఆదివాసీ నాయకుడిగా, జార్ఖండ్ ముక్తి మోర్చా (ఓ**) స్థాపకుడిగా చేసిన కృషి రాష్ట్ర రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది. సామాన్యుల హక్కులు, ఆదివాసీ సమాజ ఉద్ధరణ కోసం అలుపెరగని పోరాటం చేశారు. రాజకీయ నాయకుడిగానే కాక, సామాజిక సంస్కర్తగా ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తుంది.శిబూ సోరెన్ 1944 జనవరి 11న జన్మించారు. జార్ఖండ్ రాష్ట్ర ఏర్పాటు- కోసం నడిపిన ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. మూడుసార్లు జార్ఖండ్ ముఖ్యమంత్రిగా (2005లో 10 రోజులు, 2008-2009, 2009-2010) పనిచేశారు. ఆయన దుమ్కా లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఏకంగా ఎనిమిది సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. 2004, 2004-2005, 2006లో కేంద్ర బొగ్గు శాఖ మంత్రిగా పనిచేశారు. జెఎంఎ పార్టీ వ్యవస్థాపక సభ్యులలో ఒకరైన శిబు సోరెన్ జనవరి 11, 1944లో జన్మించారు. నెమ్రా గ్రామంలో ఉమ్మడి బీహార్‌లో భాగమైన..ప్రస్తుతం జార్ఖండ్‌లో న్మించారు. ఆయన తండ్రి షోబరన్ సోరెన్. శిబు సోరెన్‌కు 15 ఏళ్ల వయసున్నప్పుడు వడ్డీవ్యాపారులు చేసిన దాడిలో తన తండ్రి షోబరన్ మృతి చెందాడు. ఈ ఘటన శిబు సోరెన్‌పై తీవ్ర ప్రభావం పడింది. హజారిబాగ్‌లోని గోలా హైస్కూల్‌లో శిబు సోరెన్ మెట్రిక్యులేషన్ పూర్తిచేశారు. రూపి సోరెన్‌ను జనవరి 1, 1962లో వివాహమాడారు. వీరికి నలుగురు సంతానం. ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె. పెద్ద కుమారుడు దుర్గా సోరెన్ 2009లో మృతి చెందారు. కుమార్తె అంజని జెఎంఎం ఒడిశా యూనిట్‌కు నాయకత్వం వహిస్తుంది. ఆయన చిన్న కుమారుడు బసంత్ సోరెన్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇక మరో కుమారుడు హేమంత్ సోరెన్ జార్ఖండ్ రాష్ట్రానికి ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్నారు. శిబు సోరెన్ మృతితో గిరిజనుల గొంతు వినిపించే జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు దారితీసిన ఓ రాజకీయ శకం ముగిసింది. శిబు 'డిషోమ్ గురు' (దేశ నాయకుడు) గా విస్తృతంగా ప్రసిద్ధి చెందారు. గిరిజనుల హక్కుల కోసం నిరంతరాయంగా పోరాడిన నేతగా ఆయన గుర్తింపు పొందారు. అలాగే ప్రాంతీయ, జాతీయ రాజకీయాల్లో కూడా కీలక పాత్ర పోషించారు.

1973లో ట్రేడ్ యూనియన్ నాయకుడు ఎ కె రారు, బిహారీ మహతోలతో కలిసి శిబుసోరెన్ జార్ఖండ్ ముక్తి మోర్చా జెంఎంఎంను స్థాపించారు. ఆయన నాయకత్వంలో గిరిజన రాష్ట్రం జార్ఖండ్ కోసం జెఎంఎం పార్టీ ప్రధాన శక్తిగా ఎదిగింది. ప్రత్యేక రాష్ట్రం కోసం చోటానాగ్‌పూర్, సంతల్ పరగణ ప్రాంతాలలో ఈ పార్టీ బలమైన మద్దతును కూడగట్టుకుంది. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి..వారి కలను సాకారం చేసుకున్నారు. వీరి ఆధ్వర్యంలో దశాబ్దాల తరబడి సాగించిన ఆందోళనల తర్వాత నవంబర్ 15, 2000 సంవత్సరంలో జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. శిబు రాజకీయ జీవితం 1980లోనే మొదలైంది. 1980లో ఏడవ లోక్‌సభ ఎన్నికల్లో దుమ్కా స్థానం నుంచి ఆయన పోటీ- చేసి గెలిచారు. ఈ స్థానం నుంచే ఆయన పలుమార్లు గెలిచారు. ఆయన 2020లో రాజ్యసభకు ఎంపీగా కూడా పనిచేశారు. అక్టోబర్ 2024లో గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖకు సంబంధించిన కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు.

శిబుసోరెన్ మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే ఎప్పుడూ పూర్తికాలం ఆ బాధ్యతల్లో లేరు. కేవలం కొన్నిరోజులు లేక..కొన్ని నెలలే ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యల్లో ఉన్నారు. మార్చి 2-11 2005, ఆగస్టు 27 (2008) - జనవరి 12 (2009) వరకు, డిసెంబర్ 30 (2009) - మే 31 (2010) వరకు ఆయన సిఎంగా ఉన్నారు. యుపిఎ-1 హయాంలో 2004-2006 మధ్య మూడుసార్లు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖామంత్రిగా పనిచేశారు. ఆయన కేంద్ర మంత్రితవర్గంలో ఉన్న సమయంలో.. చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారు. 1975 చిరుదిహ్ ఊచకోత కేసుకు సంబంధించి సోరెన్‌పై 2004లో అరెస్టు వారెంట్ జారీ చేయబడింది. దీంతో అతను కొంతకాలం అజ్ఞాతంలోకి వెళ్లారు. అయితే ఆయన అరెస్టు అయిన తర్వాత కొంతకాలం కస్టడీలో ఉన్నారు. ఆ తర్వాత బెయిల్ పొందిన తర్వాత తిగిరి మంత్రివర్గంలోకి తీసుకున్నారు. మార్చి 2008లో ఆయన ఈ కేసులో నిర్దోషిగా విడుదలయ్యారు. 994లో తన మాజీ కార్యదర్శి శశినాథ్ ఝా కిడ్నాప్ మరియు హత్య కేసులో సోరెన్ నవంబర్ 2006లో దోషిగా నిర్ధారించబడ్డారు. 1993లో పి.వి నరసింహారావు ప్రభుత్వంపై జరిగిన అవిశ్వాస తీర్మానం సందర్భంగా రాజకీయ పలుకుబడి కలిగిన ఝా నోరు మూయించేందుకు అతనిని శిబు సోరెన్ హత్య చేశారని సిబిఐ ఆరోపించింది. అయితే సోరెన్ ఈ కేసులో నిర్దోషిగా విడుదలయ్యాడు. ఏప్రిల్ 2018లో సుప్రీంకోర్టు శిబుసోరెన్‌ను నిర్దోషిగా తేల్చింది.

జూన్ 2007లో సోరెన్‌ను జైలుకు తీసుకెళుతున్నప్పుడు దేవఘర్ సమీపంలో ఆయన కాన్వాయ్‌పై పేలుడు పదార్థాలు విసిరి హత్యాయత్నం జరిగింది. అయితే ఈ దాడిలో ఆయన తప్పించుకున్నారు. ఆయన రాజకీయ జీవితంలో అస్థిరతలు ఉన్నప్పటికీ జార్ఖండ్‌లో ఆయన ప్రభావం చెక్కుచెదరకుండా ఉంది. ఆయన ఏప్రిల్ 2025వరకు 38 సంవత్సరాలు జెఎంఎం అధ్యక్షుడిగా నాయకత్వం వహించారు. ఆయన కుమారుడు హేమంత్‌సోరెన్ మాజీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఉన్న ఆయన ఏప్రిల్‌లో అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. శిబుసోరెన్ దశాబ్దాల రాజకీయ జీవితం.. జార్ఖండ్ రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలుపుతుంది. గిరిజనుల గుర్తింపు, గౌరవం, స్వయంపాలన కోసం చేసిన ఆయన పోరాటం.. ముందు తరాలకు శాశ్వత వారసత్వంగా నిలిచిపోతుంది.



# మీనాక్షి నటరాజన్‌తో ఉద్యమకారుల ముచ్చట



ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 04(అక్షరం న్యూస్)

ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడికి తలపెట్టిన ధర్నా కార్యక్రమనికి కాంగ్రెస్ నాయకులు , తెలంగాణ ఉద్యమకారుడు , పెద్దపెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉద్యమకారులు తరలి వెళ్లారు ట్రైన్ లో కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ని మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు మరియు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలో ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత నివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో జంగం కోమరయ్య , కందుల సదాశివ , ఢిల్లీ శంకర్ , తదూరి శ్రీమాన్ , అల్లం సతీష్ ,వీరుల చందు , సదయ్య , సమయ్య తదితరులు పాల్గొన్నారు...



# చెట్లు వేపుగా ఉండి మోటర్ సైకిల్ ఢీకొనడంతో స్పందించిన ఎస్పై



ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 04(అక్షరం న్యూస్)

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల పెందుర్తి గూడెం మూలమలుపు వద్ద రోడ్డుపై వేపుగా ఉన్న చెట్ల వలన రోడ్డు కనబడడంతో నిన్న రెండు బైకులు ఢీకొని వ్యక్తి ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు ఈ విషయాన్ని గమనించి వెంటనే స్పందించిన స్థానిక ఎస్పై దీకొండ రమేష్ జెసిపి సాయంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను పూర్తిగా తొలగించారు ఈ సందర్భంగా ఎస్పై దికొండ రమేష్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ కింద పెట్టిన చెట్లు పూర్తిగా రోడ్ సైడ్ లోనే పెట్టడం వల్ల అవి వేపుగా పెరిగి రోడ్డుకు ఇరువైపులా రోడ్డు కనబడకుండా పెరగడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు చెట్లు పెట్టే విషయంలో కొంచెం జాగ్రత్తగా తీసుకోవాలని రోడ్డుకు కొంచెం దూరంలో నాటినట్టయితే రోడ్డుపైకి రావని చెట్లు రోడ్డు పక్కనే నాటడం వల్ల ఇలాంటి ప్రమాదాలు ఏర్పడడం జరుగుతుందని దీన్ని గమనించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అదే విధంగా నిన్న జరిగిన అటువంటి రోడ్డు ప్రమాదం ఇలాంటి కారణాలవల్లే జరగడం జరిగిందని వాహనదారులు కూడా ఇలాంటి సందర్భంగా కొంచెం నెమ్మదిగా డ్రైవింగ్ చేయాలని మద్యం సేవించి బండి నడప రాదని తప్పకుండా ప్రతి వ్యక్తి హెల్మెట్ ధరించాలని మూల మలుపుల కాడ రోడ్డు దాటే సమయంలో ముందు వచ్చే వాహనాలను చూసి వెళ్లాలని సూచించారు.



# సోషల్ మీడియా జర్నలిస్టులపై సిఎం అసహనం

## సిఎం వ్యాఖ్యలను తప్పపట్టిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్4అక్షరం న్యూస్ : సోషల్ మీడియా జర్నలిస్టుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి తప్పుపట్టారు. సోషల్ మీడియాపై సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలకు రాజగోపాల్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. సామజిక బాధ్యతతో పనిచేసే వారిని గౌరవించాలని పేర్కొన్నారు. సోషల్ మీడియా జర్నలిస్టులను అనవానించడం సబబు కాదని సూచించారు. ఇలాంటి కుటిల పన్నాగాలను తెలంగాణ సమాజం సహించదని హెచ్చరించారు. నిబద్ధతతో పనిచేసే సోషల్ మీడియా జర్నలిస్టులకు తన మద్దతు ఎప్పుడూ ఉంటు-ందని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ట్విట్టర్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు. 'ప్రజల కోసం సామాజిక బాధ్యతతో పనిచేస్తున్న సోషల్ మీడియాను పాలకులు గౌరవించాలే తప్ప.. అవమానించడం సబబు కాదు. తెలంగాణ సమాజ ఆకాంక్షల మేరకు సోషల్ మీడియా మొదటినుంచి తన శక్తి కొద్దీ పనిచేస్తూనే ఉంది. నిబద్ధతతో పనిచేసే సోషల్ మీడియా జర్నలిస్టులకు నా మద్దతు ఎప్పుడూ ఉంటుంది. సోషల్ మీడియా జర్నలిస్టులను దూరం పెట్టాలంటూ ప్రధాన మీడియా వారిని ఎగదోయడం ముమ్మాటికీ విభజించి పాలించడమే. ఇలాంటి కుటిల పన్నాగాలను తెలంగాణ సమాజం సహించదు' అని రాజగోపాల్ రెడ్డి ట్వీట్ చేశారు.

# ఎన్టీఆర్ డ్యాన్స్ అదుర్స్

## వార్-2 ప్రచారంలో హృత్రిక్ రోషన్

ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో రానున్న చిత్రం 'వార్ 2' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా వీరిద్దరూ వరుస పోస్ట్లతో ఆడియన్స్లో జోష్ పెంచారు. ఈ సినిమాలో ఎన్టీఆర్, హృతిక్ పోటాపోటీగా తలపడనున్న విషయం తెలిసిందే. ఇప్పుడు సోషల్ మీడియాలో హ్యాష్ట్యాగ్ విషయంలోనూ ఈ ఇద్దరూ పోటీపడ్డారు. మాటల యుద్ధం ప్రారంభించారు. ప్రచారంలో భాగంగా హృతిక్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఎన్టీఆర్ డ్యాన్స్పై ప్రశంసలు కురిపించారు. 'నేను ఇప్పటివరకూ వర్క్ చేసిన సహనటుల్లో రిహార్సల్స్ అవసరం లేని ఒకేఒక్క హీరో ఎన్టీఆర్. ఎంత కష్టమైన మూమెంట్ అయినా ఆయన ప్రత్యేకంగా రిహార్సల్స్ చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ప్రతి స్టెప్ ఆయనకి సులభమే. ఈ సినిమా షూటింగ్ సమయంలో తన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను' అని తెలిపారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యశ్రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్లో భాగంగా 'వార్ 2' రూపొందింది. కియారా అడ్వాణీ కథానాయికగా కనిపించనున్నారు. మొదట ఈ సినిమా గురించి పోస్ట్ పెట్టిన హృతిక్. 'వార్ మొదలైంది. ఒక హ్యాష్ట్యాగ్ ఈ యుద్ధం గురించి మీకు చెబుతుంది. ఈ ట్యాగ్తోనే నేను ప్రత్యేకమైన సమాచారాన్ని పంచుకుంటాను' అని తెలిపారు. దీనిపై స్పందించిన ఎన్టీఆర్.. 'అప్డేట్స్, ప్రత్యేక విశేషాలు పంచుకుంటారా..!అనేది ఉపయోగించాలని మనం ముందే మాట్లాడుకున్నాం కదా. ఎందుకంటే అసలు యుద్ధం ప్రారంభమయ్యేది ఈవిధంగానే కాబట్టి ఈ హ్యాష్ ట్యాగ్నే వాడాలి' అంటూ రాసుకొచ్చారు. నేను చెప్పేది బాగుందని మీరు అన్నారు అంటే నేను గెలిచేసినట్లే.. హృతిక్ సర్' అంటూ ఎన్టీఆర్ ఓ ఎమోజీని పోస్ట్ చేశారు. వీరి పోస్ట్లు చూసినవారంతా సినిమా -టైటిల్కు తగినట్లుగానే వార్ చేసుకుంటున్నారని కామెంట్స్ చేస్తున్నారు. ఇద్దరు వారియర్స్




చేసుకున్న యుద్ధం మరో 10 రోజుల్లో మీ ముందుకురానుందని ఎన్టీఆర్ తెలిపారు.

## శ్రీవారి సన్నిధిలో కొడుక్కి పేరు



సినీనటుడు కిరణ్ అబ్బవరం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో కిరణ్ అబ్బవరం తన సతీమణి రహస్య గోరక్తో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వారికి వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తన కుమారుడు హనుమ జయంతి రోజు జన్మించాడని, అందుకే హను అబ్బవరం అనే పేరు పెట్టినట్లు- చెప్పారు.

## సైయారా విజయం అద్భుతం: మోహిత్ సూరి




ప్రేక్షకులు ఎలాంటి సినిమాలకు ఎలా రియాక్ట్ అవుతున్నారో చెప్పడం కష్టతరంగా మారింది. వంద కోట్ల బడ్జెట్తో వచ్చిన సినిమాలను కనీసం పటించుకోవడంలేదు.. ఊహించని విధంగా చిన్న సినిమాలను మాత్రం ఆకాశానికి ఎత్తేస్తున్నారు. ఇందుకు నిదర్శనం 'సైయారా'. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే రూ.400 కోట్లకు పైగా వసూళ్లు సాధించడం విశేషం. దీంతో ఈ చిత్ర దర్శకుడు మోహిత్ సూరి వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఇందులో భాగంగా తాజాగా ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. నా 17ఏళ్ల వయస్సులో మొదటిసారి సెట్లో అడుగుపెట్టాను. అలా ఐదేళ్లు అసిస్టెంట్ డైరెక్టర్గా పనిచేసి 22 ఏళ్లకు దర్శకత్వం ప్రారంభించాను. ఇప్పుడు నా వయసు 44 ఏళ్లు. సగం జీవితం సినిమా సెట్లలోనే గడిచిపోయింది. అదేంటో తెలీదు కానీ ఆ వాతావరణంలో నేను నాకు నచ్చినట్లు- ఉండగలను. సామాజిక కార్యక్రమాల్లో, ఈవెంట్లలో నేను మాములుగా ఉండాలని ప్రయత్నించినా ఇబ్బందిగానే ఉంటుంది. అలాంటి ప్రదేశాల్లో కేవలం దర్శకుడిగా మాత్రమే ఉంటాను. సెట్లో మాత్రం అలా కాదు నాకు అక్కడ ఉన్నంత సౌకర్యంగా మరెక్కడా ఉండలేను. జీవితమంతా ఇలానే గడిచిపోవాలని కోరుకుంటున్నాను. నిజజీవితంలో కంటే సెట్లోనే స్నేహితులను దక్కించుకున్నాను అని మోహిత్ సూరి తెలిపారు.

## విడాకులపై సైనా-కశ్యప్ యూటర్న్?



ఇటీవలె విడిపోతున్నట్లు ప్రకటించిన బ్యాడ్మింటన్ జంట సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ మళ్లీ ఒక్కటయ్యారు. ఈ మేరకు "మళ్లీ ప్రయత్నిస్తున్నాం" అంటూ సైనా శనివారం ఇన్స్టాగ్రామ్ వేదికగా ఓ పోస్ట్ చేసింది. "కొన్నిసార్లు దూరం వల్ల ఉనికి విలువ తెలుస్తుంది. బంధాన్ని కొనసాగించేందుకు మేము మళ్లీ ప్రయత్నిస్తున్నాం" అని పోస్ట్లో పేర్కొంది. కశ్యప్తో కలిసి ఉన్న ఫొటోను ఆమె షేర్ చేశారు.కాగా, అంతకుముందు గత నెలలో సైనా నెహ్వాల్, పారుపల్లి కశ్యప్ తమ ఏడేళ్ల వివాహ బంధానికి ముగింపు పలుకుతున్నట్లు ఇన్స్టాగ్రామ్ వేదికగా స్వయంగా సైనా వెల్లడించారు. ఎంతో ఆలోచించి, చర్చించిన అనంతరం తాను, కశ్యప్ విడిపోవాలని నిర్ణయించుకున్నట్లు సైనా ప్రకటించారు. "జీవితం కొన్ని సార్లు మనల్ని విభిన్న మార్గంలోకి తీసుకెళ్తుంది. సుదీర్ఘ చర్చలు ఎన్నో ఆలోచనల తర్వాత నేను, కశ్యప్ విడిపోవాలని నిర్ణయించుకున్నాం. ప్రశాంతతను ఎంచుకున్నాం. ఈ సమయంలో మా గోప్యతకు గౌరవం ఇస్తారని భావిస్తున్నాం" అని సైనా తన పోస్ట్లో రాసుకొచ్చారు. హైదరాబాద్లోని పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ తీసుకుంటుండగా వీరి మధ్య స్నేహం మొదలైంది.

# కూలీలో సైమన్ పాత్రలో ఒదిగిపోయిన నాగ్



### ప్రీ రిలీజ్ ఈవెంట్లో రజనీ ప్రశంసలు

'కూలీ' కథ చెప్పగానే అందులో సైమన్ పాత్ర తాను చేయాలన్నంత ఆసక్తి కలిగిందని దాన్ని నాగార్జున లాంటి నటుడు పోషించి అదరగొట్టారని అగ్ర కథానాయకుడు రజనీకాంత్ అన్నారు. ఆయన కీలక పాత్రలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'కూలీ' ఆగస్టు 14న విడుదల కానుంది. ఈసందర్భంగా హైదరాబాద్లో నిర్వహించిన 'ప్రీ-రిలీజ్ ఈవెంట్లో రజనీకాంత్ స్పెషల్ వీడియోతో తెలుగు వారిని పలకరించారు. తెలుగు సినీ ప్రేక్షకులకు నా నమస్కారం. నేను ఇండస్ట్రీక్రి వచ్చి 50 ఏళ్లు. ఈ సంవత్సరంలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో నేను నటించిన 'కూలీ' ఆగస్టు 14న రావడం సంతోషంగా ఉంది. తెలుగులో రాజమౌళి ఎలాగో తమిళంలో లోకేశ్ కనగరాజ్ అలా. ఆయన చేసిన సినిమాలన్నీ హిట్. ఇంకొక గొప్ప విషయం ఏంటంటే, ఇందులో పలువురు స్టార్స్ నటించారు. చాలాఏళ్ల తర్వాత సత్యరాజ్తో చేస్తున్నా. ఇక శ్రుతిహాసన్, ఉపేంద్ర, సౌబిన్లతో పాటు- ఆమిర్ఖాన్ స్పెషల్ అపియరెన్స్ ఉంది. ముఖ్యంగా నాగార్జున ఇందులో విలన్గా చేస్తున్నారు. అసలు 'కూలీ' సబ్జెక్ట్ విన్న వింటనే సైమన్ పాత్ర నేనే చేయాలన్న ఆసక్తి కలిగింది. ఆ పాత్ర ఎవరు చేస్తారా? అని ఎదురుచూశా. ఎందుకంటే చాలా స్టైలిష్గా ఉంటుంది. ఆర్నెళ్ల పాటు వెతికాం.ఈ పాత్ర గురించి ఒక నటుడితో ఆరుసార్లు సిటింగ్ అయింది. అయినా ఓకే అవలేదు' అని లోకేశ్ నాతో అన్నారు. 'ఎవరు ఆయన' అని నేను అడిగా. నాగార్జున పేరు చెప్పగానే ఆశ్చర్యపోయా. ఆ తర్వాత ఆయన ఒప్పుకొన్నారని తెలిసి సంతోషంగా అనిపించింది. ఎందుకంటే, డబ్బు కోసం సినిమాలు చేసే వ్యక్తి కాదు. ఆయనకు ఆ అవసరం లేదు. మేమిద్దరం 33 ఏళ్ల కిందట ఒక సినిమా చేశాం. అప్పుడు ఎలా ఉన్నారో, ఇప్పుడూ అలాగే ఉన్నారు. నాకు జుట్టు కూడా ఊడిపోయింది. నాగార్జునతో పని చేస్తుండగా 'మీ ఆరోగ్య రహస్యం ఏంటి' అని అడిగాను. 'ఏమీ లేదు సర్.. వ్యాయామం, ఈత, కొద్దిగా డైట్. సాయంత్రం 6 గంటలకు డిన్నర్ అయిపోతుంది. మా తండ్రి నుంచి వచ్చిన జీన్స్ కూడా ఒక కారణం. దాంతో పాటు, నా తండ్రి నాకో సలహా ఇచ్చారు. 'బయట విషయాలు తలలోకి ఎక్కించుకోవద్దని చెప్పారు' అని నాగార్జున నాతో చెప్పారు. 17 రోజుల షెడ్యూల్ కోసం ఇద్దరం థాయ్లాండ్ వెళ్లాం. అది నా జీవితంలో మర్చిపోను. సైమన్ పాత్రలో ఆయన నటన చూస్తుంటే, నాకే ఆశ్చర్యమేసింది. బాషా-ఆంటోనీ ఎలాగో.. కూలీ-సైమన్ అలా ఉంటుంది. ఇక ఇందులో అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందరినీ ఆకట్టు-కుంటుందని రజనీకాంత్ అన్నారు.




## క్రిస్ వోక్స్ గాయంవల్లే గెలిచే మ్యాచ్లో ఓడాం

**ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్**

తొలి రోజు ఆటలోనే క్రిస్ వోక్స్ గాయపడటం తమ విజయవకాశాలను దెబ్బతీసిందని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తెలిపాడు. వోక్స్ గాయపడినా జట్టు కోసం బ్యాటింగ్కు దిగడం గొప్ప విషయమని చెప్పాడు. ఉత్కంఠగా సాగిన ఆఖరి టెస్ట్లో టీమిండియా 6 పరుగుల తేడాతో విజయం సాధించింది.339/6 ఓవర్ నైట్ స్కోర్తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్.. 367 పరుగులకు ఆలౌటైంది. మహమ్మద్ సిరాజ్(5/104) ఐదు వికెట్లతో భారత్కు చిరస్మరణీ వియాజయాన్నందించాడు. సిరాజ్తో పాటు ప్రసిధ్ కృష్ణ(4/126) నాలుగు వికెట్లు తీయగా ఆకాష్ దీప్ ఓ వికెట్ పడగొట్టాడు. ఈ గెలుపుతో ఐదు టెస్ట్ల సిరీస్ 2-2తో సమంగా నిలిచింది. ఇంగ్లండ్ విజయం కోసం గాయంతో బ్యాటింగ్కు దిగిన క్రిస్ వోక్స్(0 నాటౌట్)తో కలిసి గస్ అట్కిన్సన్(17) పోరాడినా ఫలితం లేకపోయింది.ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన బెన్ స్టోక్స్.. ఆఖరి టెస్ట్కు దూరమవ్వడం నిరాశకు గురి చేసిందన్నాడు. 'మ్యాచ్ ఆడకుండా డ్రెస్సింగ్ రూమ్లో ఉండటం చాలా కష్టంగా ఉంటుంది. ఇది మరో అద్భుతమైన పోరాటం. ఈ మ్యాచ్ కూడా ఐదో రోజుల పాటు సాగింది. ఇరు జట్లు విజయం కోసం తీవ్రంగా ప్రయత్నించాయి. సాయశక్తులా పోరాడాయి. ఈ మ్యాచ్లో మేం గెలవకపోవడం నిరాశకు గురిచేసింది. కానీ ఇంగ్లండ్ ప్రదర్శన పట్ల నేను గర్వపడుతున్నాను. ఈ సిరీస్ గెలవకపోవడం కూడా నిరాశకు గురి చేసింది.గాయంతో క్రిస్ వోక్స్ బ్యాటింగ్కు దిగడం అద్భుతం. కండిషన్స్ డిమాండ్ చేస్తే బ్యాటింగ్ చేయాలనే ఆలోచనతో క్రిస్ వోక్స్ ఉన్నాడు. నిన్న మొత్తం గాయమైన చేతితో బ్యాటింగ్ ఎలా చేయాలని అతను ఆలోచించాడు. ఇరు జట్లలో విరిగిన చేతులు, కాళ్లతో ఆడిన ఆటగాళ్లు ఉన్నారు. ఇది వారి దేశం తరఫున ఆడటం ఎంత ముఖ్యమో తెలియజేస్తోంది. గాయాలతో బ్యాటింగ్ చేయడం పట్ల నేను గర్వపడుతున్నాను. శుభ్మన్ గిల్ కూడా గర్వపడుతాడని అనుకుంటున్నా.భారత్, ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్ ఎప్పుడూ పెద్ద సిరీసే. మైదానంలో చాలా భావోద్వేగాలను చూస్తారు. అయితే మైదానంలో చోటు చేసుకున్న ఘటనలపై మేం ఏడుస్తూ కూర్చోం. భారత ఆటగాళ్లు కూడా అంతే. అదంతా ఆటలో భాగమే. మైదానం బయట మేమంతా స్నేహితులమే. ఈ సిరీస్లో ఆల్రౌండర్గా నా పాత్రను నిర్వర్తించడానికి నేను చాలా కష్టపడ్డాను. ఈ మ్యాచ్ ఆడలేకపోవడం తీవ్ర నిరాశకు గురి చేసింది.రిహాబిలిటేషన్ తీసుకొని యాషెస్ సిరీస్కు సిద్ధమవ్వాలి.ఆట ఆరంభంలోనే ఓ బౌలర్ గాయపడితే ప్రణాళికలు మొత్తం మారిపోతాయి. రెండో ఇన్నింగ్స్లో మా బౌలర్లు చూపించిన పోరాటం అద్భుతం. ఆటగాళ్ల నుంచి మేం కోరుకునేది ఒక్కటే.. జట్టు కోసం వారి సర్వస్వం ఇవ్వాలి. మా బౌలర్లలో ఒకరు గాయపడటం మా విజయవకాశాలను దెబ్బతీసింది.

## టాలీవుడ్ కార్మిక సంఘాల సమ్మె

**ఉస్తాద్ భగత్‌సింగ్ షూటింగ్‌కు అంతరాయం**



టాలీవుడ్ కార్మిక సంఘాలు సమ్మె సైరన్ మోగించాయి. రోజు వారి వేతనాలు 30శాతం వరకు పెంచమనడంతో అందుకు ఫిలిం ఛాంబర్ ఒప్పుకోకపోవడంతో సోమవారం నుండి ఫిలిం ఫెడరేషన్ సంఘాలు షూటింగ్స్ చేయకుండా బంద్‌కు పిలుపునిచ్చాయి. దాంతో టాలీవుడ్ లో మీడియం చిన్న సినిమాల షూటింగ్స్ ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. కానీ బడా నిర్మాణా సంస్థలు మాత్రమే షూటింగ్స్ ను ఆపేది లేదని ఎవరిని లెక్క చేయకుండా షూటింగ్స్ చేస్తున్నాయి. టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థలో ఒక-టైన మైత్రీ మూవీస్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ డైరెక్షన్ లో ఉస్తాద్ భగత్ సింగ్ చేస్తోంది. సీనియర్ నటీనటుల కాంబినేషన్ లో సీన్స్ ఉండడంతో షూటింగ్ ఆపితే ఎక్కువ నష్టం వస్తుందని భావించి షూటింగ్ చేస్తోంది. వేతనాలు పెంపు కొరకు తెలుగు సినిమా కార్మికులు నేటి నుంచి బంద్ కు పిలుపునివ్వడంతో చేసేదేమి లేక ముంబయి నుండి కార్మికులను తెప్పించి మరి షూటింగ్ నిర్వహిస్తోంది మైత్రి సంస్థ. అన్నపూర్ణ స్టూడియో లో ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ జరుగుతోంది. ముంబై నుండి కార్మికులు వచ్చారని తెలుసుకున్న యూనియన్ ప్రతినిధులు పవన్ కళ్యాణ్ షూటింగ్ ను అడ్డుకోవడానికి వెళ్లాయి. దానితో అక్కడ ఇరువురి మధ్య వాదనలు చెలరేగాయి. కార్మికులు ఒక వైపు బంద్ చేస్తుంటే ముంబయి నుండి వర్కర్స్ ను ఎలా తీసుకువస్తారు, మన కార్మికులు కష్టం హీరో పవన్ కళ్యాణ్ గారికి తెలియదా అని పవన్ కళ్యాణ్, మైత్రి సంస్థ పై మండి పడుతున్నాయి సినీ కార్మిక సంఘాలు.

## జటాధర ఫస్ట్ లుక్ అదుర్స్




సుధీర్ బాబు హీరోగా ప్రతిష్టాత్మకంగా రూపొందుతోన్న చిత్రం 'జటాధర'. వెంకట్ కళ్యాణ్ దర్శకత్వంలో తేరకెక్కుతున్న ఈ సినిమా లో సుధీర్ బాబుతోపాటు బాలీవుడ్ హీరోయిన్ సోనాక్షి సిన్హా, శిల్పా శిరోద్కర్, రవి ప్రకాష్, ఇంద్ర కృష్ణ, నవీన్ నేని, శుభలేఖ సుధాకర్, రాజీవ్ కనకాల, ఝాన్సీ నటిస్తున్నారు. జటాధర చిత్రాన్ని ప్రేరణ అరోరా, శివన్ నారంగ్, అరుణ అగర్వాల్ నిర్మిస్తుండగా.. ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్స్ ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేయగా. ఈ సినిమా నుంచి సాలిడ్ అప్డేట్ ఇచ్చేందుకు చిత్ర యూనిట్ రెడీ అయ్యింది. 'జటాధర' మూవీకి సంబంధించిన టీ-జర్ ను ఆగస్టు 8న విడుదల చేయబోతున్నట్లు-అధికారంకంగా ప్రకటించారు . అలాగే ఓ పవర్ ఫుల్ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. ప్రజంట్ ఈ న్యూస్ వైరల్ అవుతుండడంతో సుధీర్ బాబు అభిమానులు ఫుల్ ఖుష్ అవుతున్నారు.

## కోహ్లీ.. రిటైర్మెంట్ వెనక్కి తీసుకో

**కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కీలక వ్యాఖ్యలు**

వల్ వేదికగా భారత్-ఇంగ్లాండ్ మధ్య కీలకమైన ఐదో టెస్టు జరుగుతున్న వేళ, విరాట్ కోహ్లీని ఉద్దేశించి కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విరాట్ కోహ్లీని టెస్టు క్రికెట్ నుంచి తన రిటైర్మెంట్ నిర్ణయంపై పునరాలోచించాలని ఎక్స్ వేదికగా విజ్ఞప్తి చేశారు. దేశానికి కోహ్లీ అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. థరూర్ చేసిన ట్వీట్ ఇప్పుడు వైరల్?గా మరింది. ఇంగ్లాండ్ పర్యటనకు ముందు టెస్టు క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు కోహ్లీ ప్రకటించారు.నేను ఈ సిరీస్‌లో విరాట్ కోహ్లీని కొన్నిసార్లు మిస్ అయ్యాను. ఈ టెస్ట్ మ్యాచ్‌లో ఆయన లేని లోటు ఎంతగానో కనిపించింది. ఆయన అద్భుతమైన బ్యాటింగ్ నైపుణ్యాలను పక్కన పెడితే, ఆయన ఓర్పు, అభిరుచి, మైదానంలో ప్రేరణ కలిగించే స్వభావం, ఆయన ఉనికి బహుశా ఫలితాన్ని మార్చగలిగే అంశాలు. విరాట్, దేశానికి మీ అవసరం ఉందని అన్నారు. అయితే, థరూర్ చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. దీంతో కోహ్లీ అభిమానులు, క్రికెట్ లవర్స్ థరూర్ ట్వీట్?ను కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. చాలా మంది అభిమానులు థరూర్ అభిప్రాయంతో ఏకీభవిస్తూ, విరాట్ కోహ్లీ టెస్టు క్రికెట్‌లోకి తిరిగి రావాలని డిమాండ్ చేస్తున్నారు.

# భారత్ అద్భుత విజయం

- రసవత్తరంగా సాగిన మ్యాచ్?
- భారత్ 6 పరుగుల తేడాతో విన్
- ఐదు టెస్టుల సిరీస్ 2-2తో సమం




లండన్ ఓవల్ టెస్టులో భారత్ అద్భుత విజయం సాధించింది. ఐదో మ్యాచ్?లో నెగ్గాలంటే 35 పరుగులు కాపాడుకుంటూ, నాలుగు వికెట్లు పడగొట్టాల్సిన దశలో టీమ్ఇండియా అద్భుతంగా పోరాడింది. 339-6తో బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్?ను 367 పరుగులకే ఆలౌట్ చేసింది. రసవత్తరంగా సాగిన ఈ మ్యాచ్?లో భారత్ 6 పరుగుల తేడాతో నెగ్గింది. దీంతో ఐదు మ్యాచ్?ల సిరీస్ 2-2తో సమం అయ్యింది. 339-6తో ఐదో రోజు ఆట ప్రారంభించిన ఇంగ్లాండ్, మరో 28 పరుగులు చేసి చివరి నాలుగు వికెట్లు కోల్పోయింది. 374 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ 367 స్కోర్?కే ఆలౌటైంది. ఐదో రోజు ఇంగ్లాండ్ చేతిలో నాలుగు వికెట్లతో, 35 పరుగులు కావాల్సిన దశలో ఆట ప్రారంభించింది. ఈ దశలో టీమ్ఇండియా ఐదో రోజు తొలి ఓవర్?లోనే జెమీ స్మిత్ వికెట్ తీసింది. ఆ తర్వాత జెమ్మీ ఓవర్టన్, జోష్ టంగ్ వికెట్లు కూడా తొందరగానే కూల్చినా, గస్ అట్కిసన్ (29 బంతుల్లో 17 పరుగులు) పోరాడాడు. మరోవైపు, గాయపడిన వోక్స్ బ్యాటింగ్?కు వచ్చాడు. ఈ దశలో అట్కిసన్ పోరాడాడు. వీలుచికినప్పుడల్లా పరుగులు సాధిస్తూ, టీమ్ఇండియా అభిమానుల్లో గబులు రేపాడు. కానీ, చివర్లో సిరాజ్ అద్భుత బంతికి అట్కిసన్?ను బౌల్డ్? చేసి జట్టుకు విజయం ఖరారు చేశాడు. టీమ్ఇండియా బౌలర్లలో మహ్మద్ సిరాజ్ 5, ప్రసిద్ధ్ కృష్ణ 4, ఆకాశ్ దీప్ 1 వికెట్ దక్కించుకున్నారు.కాగా, ఈ సిరీస్?లో తొలి మ్యాచ్?లో ఇంగ్లాండ్ నెగ్గాగ, ఎడ్జ్?బాస్టన్ వేదికగా జరిగిన రెండో మ్యాచ్?లో భారత్ విజయం సాధించింది. ఇక ప్రతిష్ఠాత్మక లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో టీమ్ఇండియా పోరాడి ఓడింది. నాలుగో మ్యాచ్?లో ఇంగ్లాండ్ మరోసారి భారత్?పై పైచేయి సాధించి నెగ్గింది. దీంతో నాలుగు టెస్టులు ముగిసేసరికి ఇంగ్లాండ్ 2-1తో లీడ్?లోకి వెళ్లింది. తాజాగా లండన్ వేదికగా జరిగిన ఐదో మ్యాచ్?లో టీమ్ఇండియా అద్భుతంగా పోరాడి 6 పరుగుల విజయం సాధించింది. దీంతో సిరీస్ 2-2తో సమం అయ్యింది.

భారత్ చారిత్రాత్మక విజయానికి 5 ప్రధాన కారణాలు..

ఓవల్ టెస్టులో భారత్ 6 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇంత తక్కువ తేడాతో భారత్ విజయం సాధించడం టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి. ఐదో టెస్టులో భారత్ విజయం అందుకోవడంతో ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ 2-2తో డ్రాగా ముగిసింది. ఐదో టెస్ట్‌లో మొదటి ఇన్నింగ్స్ కేవలం 224 పరుగులకే ఆలౌట్ కావడం నుంచి 6 పరుగుల చారిత్రాత్మక విజయాన్ని అందుకోవడం వరకు చాలా అద్భుతాలు జరిగాయి. ఓవల్ టెస్ట్‌లో భారత జట్టు విజయం సాధించడానికి దోహదపడిన ఐదు విషయాలు గురించి తెలుసుకుందాం. జస్ప్రీత్ బుమ్రా ఐదో టెస్ట్ ఆడటం లేదు, కాబట్టి మహ్మద్ సిరాజ్ భారత్ అత్యంత అనుభవజ్ఞుడైన ఫాస్ట్ బౌలర్. పేస్ అటాక్‌కు నాయకత్వం వహిస్తూ, అతను మ్యాచ్‌లో మొత్తం 9 వికెట్లు పడగొట్టాడు. సిరాజ్ మానసికంగా చాలా బలంగా కనిపించాడు, అతని ప్రతి బంతి ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌ను ముప్పుతిప్పలు పెట్టింది. అతని బాడీ లాంగ్వేజ్ చూసి, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్‌దీప్ బౌలింగ్ కూడా చాలా భిన్నంగా కనిపించింది. సాధారణంగా భారత జట్టు లీడ్ బౌలర్ బాగా రాణిస్తున్నట్లు కనిపిస్తుంది, కానీ అతనికి మద్దతు లభించదు. ఓవల్ టెస్ట్‌లో, ఒకవైపు, మహమ్మద్ సిరాజ్ నాయకత్వం వహిస్తూ 9 వికెట్లు పడగొట్టాడు, అయితే ప్రసిద్ధ్ కృష్ణ అతనికి పూర్తి మద్దతు ఇచ్చి మ్యాచ్‌లో మొత్తం 8 వికెట్లు పడగొట్టాడు. సిరీస్ అంతటా, భారత జట్టు యాజమాన్యం బ్యాటింగ్‌లో ప్రత్యేక వ్యూహాన్ని అనుసరించింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 153 పరుగులకే 6 వికెట్లు కోల్పోగా, చివరి 4 వికెట్లు 71 పరుగులు జోడించి భారత్ గౌరవప్రదమైన స్కోరును 224కు చేర్చింది. రెండో ఇన్నింగ్స్ ముగిసే సమయానికి వాషింగ్టన్ సుందర్ 53 పరుగులు చేసి, భారత స్కోరును 400కి దగ్గరగా తీసుకెళ్లాడు. సుందర్ ఇన్నింగ్స్ ఆడి ఉండకపోతే, ఇంగ్లాండ్‌కు 330-340 లక్ష్యాన్ని సాధించి ఉండేది. ఐదో రోజు, ఇంగ్లాండ్ గెలవడానికి 35 పరుగులు చేయాల్సి వచ్చింది. ఐదో రోజు కేవలం 4 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశారు. ఇన్నింగ్స్‌లో 80 ఓవర్ల తర్వాత, భారత జట్టుకు కొత్త బంతి అందుబాటులో ఉంది. సిరాజ్, కృష్ణ పాత బంతిని చాలాసార్లు స్వింగ్ చేస్తున్నారు, దీని కారణంగా ఇంగ్లీష్ బ్యాట్స్‌మెన్ ఆడలేకపోయారు. భారతదేశం కొత్త బంతిని తీసుకొని ఉంటే, బహుశా అది పాత బంతి కంటే ఎక్కువగా బౌన్స్ అయ్యేది, అటువంటి పరిస్థితిలో ఆడటం బ్యాట్స్‌మెన్‌కు ఈజీ అయ్యేది. యశస్వి జైస్వాల్ ఓవల్ టెస్ట్‌కు ముందు 8 ఇన్నింగ్స్‌లలో 323 పరుగులు చేశాడు. అదే సమయంలో, ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లోని చివరి 6 ఇన్నింగ్స్‌లలో జైస్వాల్ నిరంతరం విఫలమై ఉన్నాడు. చివరగా, ఓవల్ టెస్ట్‌లో ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 23 పరుగుల ఆధిక్యంలోకి వచ్చినప్పుడు జైస్వాల్ సెంచరీ చేశాడు. రెండవ ఇన్నింగ్స్‌లో, జైస్వాల్ 118 పరుగులు చేసి తన దాహాన్ని తీర్చుకున్నాడు. అతని కారణంగా, భారతదేశం రెండవ ఇన్నింగ్స్‌లో 396 పరుగులను చేరుకోగలిగింది. స్కోర్లు:

భారత్- 224 - 396

ఇంగ్లాండ్- 247 - 367

## క్రిస్ వోక్స్ రియల్ హీరో..!

క్రికెట్‌లో ఒంటి చెత్తో బ్యాటింగ్ అంటే మాటలు కాదు. ఒకవైపు వికెట్లు పడిపోతుంటే.. తన తోటి ఆటగాళ్లు క్యాబిన్‌కి పరుగు పెడుతుంటే.. క్రీజ్ మీద ఒంటరిగా నిలబడి జట్టు గౌరవాన్ని కాపాడే బ్యాట్స్‌మెన్ నిజంగా హీరో. అలాంటి సందర్భాల్లో జట్టుకు పునాదిగా నిలిచేవాడే అసలైన వీరుడు. అలాంటి ఓ సందర్భమే ఓవల్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో జరిగింది. లండన్‌లోని కెన్నింగ్టన్ ఓవల్ వేదికగా భారత్ ,ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న ఐదో టెస్టు మ్యాచ్‌లో టీమిండియా అద్భుతం చేసింది. ఇంగ్లాండ్‌పై థ్రిల్లింగ్ విక్టరీ కొట్టి.. సిరీస్‌ను సమం చేసింది. ఇంగ్లాండ్ పై ఓడిపోయే టెస్టులో 6 పరుగుల తేడాతో సూపర్ విక్టరీ నమోదు చేసింది. ఐదో రోజు గెలుపుకి నాలుగు వికెట్లు కావాల్సి ఉండగా.. భారత బౌలర్ మహ్మద్ సిరాజ్ 5 వికెట్లు, ప్రసిద్ధ్ కృష్ణ 4 వికెట్లు తీసి టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించారు..ఈ మ్యాచ్ తొలి రోజు ఆటలో క్రిస్‌వోక్స్ గాయపడిన సంగతి తెలిసిందే. బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తూ క్రిస్ వోక్స్ గాయపడగా.. అతని భుజానికి తీవ్ర గాయమైంది. గాయం కారణంగా అతడు చేతికి స్లింగ్ తగిలించుకుని కనిపించాడు. దీంతో అతను ఈ మ్యాచ్‌కు పూర్తిగా దూరమైనట్లేనని అందరూ భావించారు. ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఒక్కొక్కరిగా పెవిలియన్‌కి వెళ్తుండటం.. మరో వికెట్ పడితే మ్యాచ్ భారత్ గెలవడం ఖాయం అనుకున్నప్పుడు.. అప్పుడు వచ్చాడు క్రీజులోకి క్రిస్ వోక్స్. అవసరమైతే క్రిస్ బ్యాటింగ్ చేస్తాడని జో రూట్ ముందుగానే చెప్పినట్టుగానే.. తన జట్టును ఓటమి నుంచి తప్పించడానికి క్రిస్ వోక్స్ బ్యాటింగ్‌కి వచ్చాడు. చేతికి గాయం కావడంతో ఒంటి చేత్తో బ్యాటుని పట్టుకుని క్రీజులోకి వచ్చాడు క్రిస్ వోక్స్. దీంతో అతనికి స్ట్రైయిక్ ఇవ్వకుండా గస్ అట్కిన్సన్ బ్యాటింగ్ చేయడం మొదలెట్టాడు. క్రిస్ వోక్స్ 11వ ఆటగాడిగా బ్యాటింగ్‌కు వచ్చినప్పటికీ.. ఒక బాల్ కూడా ఫేస్ చేయకముందే.. ఇండియా బౌలర్లు మ్యాజిక్ చేయడంతో ఇన్నింగ్స్ ముగిసిపోయింది.

# సరైన ప్లేస్‌లలో బంతు వేయడంపై దృష్టి పెట్టాను

### ఇంగ్లండ్ తిక్క కుదిర్చిన భారత బౌలర్లు

ప్రసిద్ధ్ కృష్ణ, మహ్మద్ సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేశారు. ఇంగ్లండ్ తిక్క కుదిర్చారు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో విదేశీ గడ్డపై జరిగిన ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో చివరి మ్యాచ్‌ను భారత్ గెలవడం ఇదే తొలిసారి. గతంలో భారత్ విదేశీ గడ్డపై 16 ఐదు టెస్ట్‌ల సిరీస్‌లను ఆడింది. వాటిలో చివరి టెస్ట్‌లో 6 సార్లు ఓడిపోయింది. చివరి టెస్ట్ మ్యాచ్ 10 సార్లు డ్రాగా ముగిసింది. ఇప్పుడు చివరకు భారత జట్టు విదేశాల్లో జరిగిన ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో చివరి మ్యాచ్‌ను గెలుచుకోవడంలో విజయం సాధించింది. హ్యారీ బ్రూక్, జో రూట్ రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ జట్టుకు హీరోలుగా నిరూపించుకున్నారు. ఈ ఇద్దరు ఆటగాళ్లు సెంచరీలు సాధించారు. బ్రూక్ కేవలం 91 బంతుల్లోనే వేగంగా పరుగులు సాధించి సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో అతను 14 ఫోర్లు, రెండు సిక్సర్లతో సహా 111 పరుగులు చేశాడు. రూట్ 110 పరుగులు చేశాడు. ఓపెనర్‌గా వచ్చిన బెన్ డకెట్ కూడా మంచి బ్యాటింగ్ ప్రదర్శించి 54 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. ఐదవ రోజు, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్ లో రాణిచారు. 3 వికెట్లు పడగొట్టారు. ఆ తర్వాత క్రిస్ వోక్స్ గాయపడినప్పటికీ బ్యాటింగ్‌కు వచ్చాడు. భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులు చేసింది.

### మ్యాచ్ అనంతరం మహ్మద్ సిరాజ్ వ్యాఖ్యలు






4వ రోజు ముగిసేసరికి ఇంగ్లాండ్ జట్టుకు కేవలం 37 పరుగులు మాత్రమే కావాలి. ఇంకా చేతిలో నాలుగు వికెట్లు ఉన్నాయి. దీంతో మ్యాచ్ ఎక్కువ శాతం ఇంగ్లండ్‌వైపే మొగ్గుతుందని అంతా భావించారు. కానీ ఐదో రోజు జరగబోయే అద్భుతాన్ని ఊహించిన వాళ్లు చాలా తక్కువమందే ఉండి ఉంటారు. కానీ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణకు వేరే ఆలోచనలు ఉన్నాయి. ఈ ఉదయం సెషన్‌లో వీళ్లిద్దరు ఇంగ్లీష్ మిడిల్ -లోయర్ ఆర్డర్‌ను కూల్చివేశారు. చివరి ఇన్నింగ్స్‌లో మ్యాచ్‌లో సిరాజ్ ఐదు వికెట్లు, కృష్ణ నాలుగు వికెట్లు పడగొట్టారు. ఇది దేశ టెస్టు క్రికెట్ చరిత్రలో ఉన్న గొప్ప టెస్టుల్లో ఒకటిగా నిలిచింది. "నేను ఈ రోజు నిద్ర లేచినప్పుడు నేను దీన్ని చేయగలనని నమ్మాను. అది గూగుల్ నుంచి ఒక ఫోటో తీసి, నేను దీన్ని చేయగలనని నా వాల్‌పేపర్‌గా పెట్టుకున్నాను. నేను ఆ (బ్రూక్) క్యాచ్‌ను సరిగ్గా పట్టుకొని ఉంటే బహుశా మ్యాచ్ ఇక్కడి వరకు వచ్చేది కాదు. "కానీ బ్రూక్ నిజంగా బాగా ఆడాడు. అది హృదయ విదారకమైన క్షణం." అని సిరాజ్ అన్నాడు. విజయం తర్వాత మాట్లాడుతూ, సిరాజ్ తన ఆనందాన్ని వెల్లడించాడు. "నేను సరైన ప్లేస్‌లలో బంతు వేయడంపై దృష్టి పెట్టాను. వికెట్లు లేదా పరుగులు నాకు పట్టింపు లేదు. నేను నా ప్రణాళికలకు కట్టుబడి ఉంటే, ఏదైనా జరగవచ్చని నాకు తెలుసు. ఆ క్యాచ్ - నేను కుషన్‌ను తాకానో లేదో నాకు కచ్చితంగా తెలియదు, కానీ అది మ్యాచ్‌ను మలుపు తిప్పింది, "అని అన్నాడు. ముందుగా, తన ఇన్నింగ్స్ ప్రారంభంలోనే హ్యారీ బ్రూక్ ఇచ్చిన క్యాచ్‌ను సిరాజ్ డ్రాప్ చేశాడు, బ్రూక్, జో రూట్‌తో కలిసి ఇంగ్లాండ్‌ను 301 పరుగులు చేయడంలో కీలక పాత్ర పోషించారు. అందుకే సిరాజ్ క్యాచ్ చాలా విలువైందిగా పేర్కొన్నారు. సింగిల్ డిజిట్‌కు అవుట్ కావాల్సిన బ్రూక్ తర్వాత సిరాజ్ క్యాచ్ డ్రాప్‌తో వేగవంతమైన సెంచీర చేశాడు. బ్రూక్ బ్యాటింగ్‌ను ప్రమాదకరమైనదిగా సిరాజ్ అభివర్ణించాడు కానీ మలుపు తిరుగుతుందనే నమ్మకంతో ఉన్నాడు: "బ్రూక్ %u%20 మోడ్‌లోకి వెళ్లాడు. మేము విజయం నుంచి దూరంగా వచ్చినట్టు అనిపించింది. కానీ నేను నన్ను నేను చెప్పుకుంటూనే ఉన్నాను, 'మనం ఇంకా దీన్ని గెలవగలం' అని అన్నాడు. సిరాజ్ అత్యధిక వికెట్-టేకర్‌గా 32 సగటుతో 23 వికెట్లు పడగొట్టి సిరీస్‌ను ముగించాడు. జస్ప్రీత్ బుమ్రా పక్కన పెట్టడంతో, హైదరాబాద్ పేసర్ అత్యంత ముఖ్యమైన సమయంలో ముందుకు వచ్చి, సిరీస్‌లో భారతదేశ బౌలింగ్‌కు నాయకత్వం వహించాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి రాష్ట్ర స్థాయి అవార్డు



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 3 అక్షరం న్యూస్**

పెద్దపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కె. భువనశ్రీ అనే విద్యార్థిని ఉత్తమ ప్రోత్సాహక కథా రచయిత్రి గా రాష్ట్ర స్థాయి అవార్డు అందుకుంది. మాచిరాజు సీతారామయ్య స్మారక బాల సాహిత్య పీఠం గత నెలలో ఉమ్మడి తెలుగు రాష్టాల విద్యార్థులకు నిర్వహించిన కథల పోటీలలో పాల్గొన్న భువన శ్రీ వ్రాసిన 'అభిరుచి ' అనే కథకు గాను ఈ అవార్డు లభించింది. ఆదివారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమం లో పీఠం వ్యవస్థాపకులు,ప్రముఖ సాహితి వేత్త కామేశ్వర రావు గారు భువనశ్రీ కి అవార్డు తో పాటు నగదు బహుమతి అందించారు. తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని రాష్ట్ర స్థాయి అవార్డు అందుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తాండ్ర అరుణ తో పాటు పలువురు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థినిని అభినందించారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

**.... అదనపు కలెక్టర్ డి.వేణు**



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 04 అక్షరం న్యూస్**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిఅదనపు కలెక్టర్ డి.వేణులి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన పర్వీన్ తన భర్త కుద్భోద్దీన్ కు ఇటీవలే ప్రమాదం జరిగి కాలు తీసివేయడం జరిగిందని, తమకు కుటుంబ పోషణ కష్టంగా ఉందని , సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల (మహిళలు) లో వాచ్మెన్ ఖాళీగా ఉందని అట్టే అవుట్సోర్సింగ్ నౌకరి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పోచమ్మ కాలనీ కు చెందిన జి.రమేష్ తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలను కోరుతూ దరఖాస్తు చేసుకోగా పి.డి. డి.ఆర్.డి.ఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.నంది మేడారం గోపాల్ రావు పేట గ్రామాలకు చెందిన రైతులు గోలివాడ నుండి గోపాలరావు పేట వరకు ఉన్న రోడ్డు పనులు మధ్యలోనే ఆగిపోయాయని, వాటిని పూర్తి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ధర్మారం కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయండి



**భద్రాద్రి కొత్తగూడెం/ చర్ల ఆగస్టు 4/ అక్షరం న్యూస్**

ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ( ఆగస్టు 9) ఘనంగా నిర్వహించాలని గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకుడు పాయం సత్యనారాయణ మంగళవారం నాడు సి కత్తిగూడెం నందు ఆదివాసి ప్రజానికానికి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక బడ్జెట్ నిధులు కేటాయించాలని. ఆదివాసి ఉద్యోగస్తులకు ఆప్షనల్ హాలిడే ప్రకటించాలని ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ జేఏసీ చైర్మన్ పాయం సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి హక్కుల పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలకు కృషి చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆదివాసి విద్యార్థి రాష్ట్ర కన్వీనర్ ఇర్ప ప్రకాష్ దొర చర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ ఇర్ప అరుణ్ కుమార్ ఇర్ప తులసమ్మ. కొమరం నాగేశ్వరరావు గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు.

# పాపం సతీష్ ను.. ఆదుకుందాం రండీ..!

**– శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ**

**– బాధితునికి రూ.5,000 ఆర్థిక సాయం**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ప్రమాదవశాత్తు రెండంతస్తుల భవనం పైనుంచి కింద పడడంతో.. తీవ్రంగా గాయపడి, మంచానికే పరిమితమైన పాపం శ్యామల సతీష్ ను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీలోని అన్నపూర్ణ కాలనీకి చెందిన శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ కోరారు. రామగుండం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన నిరుపేద సతీష్ కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రమాదవశాత్తు రెండంతస్తుల భవనం పైనుంచి కింద పడడంతో, సతీష్ తీవ్రంగా గాయపడ్డాడు. మూడు నెలలపాటు కోమాలోనే ఉన్నాడు. కాలు, చెయి పడిపోవడంతోపాటు మాట కూడా రావడం లేదు. చికిత్స చేయించుకోవడానికి అప్పులు చేసి ఆర్థికంగా కరిగిపోయిన సతీష్ కుటుంబం, ఇప్పుడు ఇల్లు గడవడం కూడా కష్టతరంగా మారింది. సతీష్ దిన పరిస్థితి తెలుసుకున్న శ్రీ సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ, కంది సుజాత, కొండు రమాదేవి, కత్తెరమల్ల రాజలింగు నేరుగా బాధితున్ని కలిసి పరామర్శించారు. శ్రీ సీతారామ సేవా సభ్యులు జమున, బేబీసరోజన, సుజాత, శ్రీదేవి, ఆశ్రిత అందించిన సహకారంతో బాధితునికి రూ 5,000 ఆర్థిక సహాయం అందించారు. దాతలు మానవత్వంతో స్పందించి సతీష్ ను ఆదుకోవడానికి ముందుకు రావాలని గోలివాడ చంద్రకళ కోరారు.

# కనీస వేతనాలు లేబర్ కోడ్స్ రద్దు పని గంటల తగ్గింపుకై సమరశీల పోరాటాలకు సిద్ధం కండి

**– ఎం శ్రీనివాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 4/అక్షరం న్యూస్ :-** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక విధానాలపై ప్రధానంగా లేబర్ కోడ్స్ రద్దు పని గంటల తగ్గింపు కనీస వేతనాలపై మరిన్ని సమరసిల పోరాటాలకు సిద్ధం కావాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు.2025 ఆగస్టు 4న అమీనాపురంలో జరిగిన ఐ ఎఫ్ టి యు మహబూబాద్ జిల్లా కమిటీ సమావేశం కు హాజరై జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం బడా కార్పొరేట్ శక్తుల కు అనుకూల విధానాలను రూపొందిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను ముమ్మరం చేసిందనీ అన్నారు. ముఖ్యంగా రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాల భాగంగా రైతులకు భూమిపై హక్కులు నిరాకరిస్తూ కార్మిక వర్గానికి ఉన్న మౌలిక హక్కులను రద్దు చేస్తూ మూడు నెలల సాగు చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ ను ముందుకు తెచ్చిందని పేర్కొన్నారు.భారత రాజ్యాంగానికి భిన్నంగా దాని ఆధారంగా వచ్చిన చట్టాలను భారత ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పులను బుట్ట దాఖలు చేస్తూ కనీస వేతనాలను సమాన పనికి సమాన వేతనాన్ని అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అసంఘటిత రంగ కార్మికుల పరిస్థితులు వర్ణనాతీతం అని ఆందోళన వ్యక్తం చేశారు ఈ సమస్యలపై ఇప్పటికే దేశవ్యాప్తంగా కార్మిక వర్గం సార్వత్రిక సమ్మెలు చేపట్టిందని దేశవ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు కేంద్ర రాష్ట్ర పాలకులు అనుసరిస్తున్న ఈ విధానాలపై కార్మిక వర్గం బలమైన సమస్యల పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఆగస్టు 16 17 తేదీలలో కేసముద్రం మండల కేంద్రంలో జరిగే ఐ ఎఫ్ టి యు రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులలో ఆ మేరకు తగిన ఉద్యమ కార్యచరణ రూపొందించుకొని ముందుకు వెళ్తామని ప్రకటించారు.ఆగస్టు 16 17 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల నిర్మాణపు అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా కార్మికులు వ్యాపార వాణిజ్య వర్తక వర్గాలు సహకరించి తోడ్పడవలసిందిగా శ్రీనివాస్ కోరారు.ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పర్వత కోటేష్ శివారపు శ్రీధర్, సీనియర్ నాయకులు హెచ్ లింగ్యా, ఏపూరి వీరభద్రం, ఎం నాగేశ్వరరావు,జబ్బార్,తేజావత్ శోభన్,అల్లి యాకాంబరం బట్ట మేకల రాజు,మిట్ట గడుపుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 5న జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తున్న ధర్నాకు ఉపాధ్యాయులు ఉద్యమ కెరటాలై కదలా

**విద్య రంగా, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోరుతూ మూడు దశల్లో పోరాటాన్ని ఎంచుకున్న కమిటీ**

**నేడు రెండో దోశ పోరాటంలో భాగంగా జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ధర్నా**

**మనకోసం మనం చేసే ఈ పోరాటంలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొనాలి**

**తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపు**



**మహబూబాబాద్/కేసముద్రం /ఆగస్టు 4/అక్షరం న్యూస్ :-** విద్యారంగంలో పేరుకుపోయిన అనేక విద్యారంగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రోగ్రోసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపునిచ్చారు. కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా కరపత్రాలను టి పి టి ఎఫ్ అధ్యక్షులు గుండు సురేందర్ నేతృత్వంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించాలని, పిఆర్సీ అమలు చేయాలని,డిఏలు ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేయడం లాంటి అనేక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడం లేదని, సత్వరమే పరిష్కరించాలని సంఘాలు ఎన్నిసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినా గాని ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని దుయ్యబట్టారు. ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించినప్పుడే సమస్య పరిష్కారం కోరుతూ సంఘాలు చివరి అస్త్రంగా ధర్నాలు నిర్వహిస్తాయని,ఆ సమయంలో మన ఉపాధ్యాయ బలం చూపించుకోలేకపోతే ఈ సమస్యలు ఎన్నటికీ కూడా పరిష్కరించబడవని సూచించారు.సంఘాలు నిర్వహించే ధర్నాలను ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తుందని,ఇంటెలిజెన్స్ ద్వారా సమాచారాన్ని తీసుకుంటుందని వివరించారు.ధర్నాలలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొంటే సమస్యల తీవ్రతను గుర్తించి మన సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరిస్తాయని, ఒకవేళ ధర్నాలు విజయవంతం కాకుంటే ప్రభుత్వం మన సమస్యలను పట్టించుకోదని,ఎన్నటికీ పరిష్కరింపబడవని ఉపాధ్యాయులను హెచ్చరించారు.మన కోసం మనం చేసే ఈ పోరాటంలో అందరూ తప్పక పాల్గొనాల్సిందేనని అది మన గురుతర బాధ్యత అని ఉపాధ్యాయులకు సూచించారు.ప్రభుత్వం కూడా ఇంకా మొండిగా వ్యవహరిచొద్దని ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి వాటిని తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా సురేందర్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ కార్యదర్శి వీసం నర్సయ్య, సభ్యులు అప్పాల నాగరాజు, ఉపాధ్యాయులు వెలమాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుల దినోత్సవాన్ని సేవా దినోత్సవంగా మార్చిన

# రామగుండం జెడ్పీ హెచ్ స్కూల్ 1986-1987 బ్యాచ్ పూర్వ విద్యార్థులు..!



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, రామగుండం జెడ్పీ హెచ్ స్కూల్ 1986-1987 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఓ స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాన్ని చేపట్టారు.ఇటీవల గుండె పోటుతో మృతిచెందిన తమ క్లాస్ మెట్ సయ్యద్ మహ్మద్ కుటుంబాన్ని పరామర్శించి, వారి సంక్షేమం కోసం కొంత ఆర్థిక సహాయం( 30000/- ముప్పై వేల రూపాయలను) అందించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు సయ్యద్ మహ్మద్ గారి నివాసానికి వెళ్లి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.మహ్మద్‌తో గడిపిన బాల్యపు మధురానుభూతులను గుర్తు చేసుకుంటూ, భావోద్వేగంలో మునిగిపోయారు.వారు స్నేహితుల దినోత్సవాన్ని వినోదానికి కాకుండా, తమ మిత్రుని కుటుంబానికి మద్దతుగా మారుస్తూ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు...మొత్తం రూ.30,000/- (ముప్పై వేల రూపాయలు) సొమ్మును కలసికట్టుగా సమీకరించి, మృతుడి కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ %"మహ్మద్ మాతో లేకపోయినా, ఆయన జ్ఞాపకాలూ, మనసులో ఎప్పటికీ ఉండిపోతాయన్నారు.వారి కుటుంబం ఒంటరిది అనే భావనతో ఉండకూడదనే ఉద్దేశంతో మేమంతా ఈరోజు ఇక్కడికి రావడం జరిగిందన్నారు. మేమంతా కలిసి ఇక్కడికి రావడం వల్ల ఈ బాధను వారి కుటుంబ సభ్యుల నుండి కొంతైనా తగ్గించగలమని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు.స్నేహితుల మధ్య గల బంధం కాలాన్ని దాటి, జీవితాంతం నిలిచేలా ఉండాలని, అవసరమైన సమయంలో చాటిన మానవతా విలువలు ఈ కార్యక్రమానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి... సేవా కార్యక్రమం ఇతర విద్యార్థులకు స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందని అన్నారు...ఈ కార్యక్రమంలో కందుల పోచం,అలీ బాబు,హఫీజోద్దీన్ ,కందుల సత్యనారాయణ,ఆర్. రవీందర్ రావ్,ఎడ్ల శేషు,ఎండీ మొయినొద్దీన్,ఉప్పల్ రావ్,హేమంత్ కృష్ణ, బి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు ప్రభుత్వాలు సరిపడా నిధులు కేటాయించకపోవడం వల్లనే విద్యారంగం నాశనం అవుతుంది

**భారత రాజ్యాంగమే బహుజన పేద విద్యార్థులకు రక్షణ**

**ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి బి ఎస్ ఎఫ్ ఐ లక్ష్యం**

**చర్ల కేంద్రంగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేయాలి**

**ఏకలవ్య పాఠశాల ని తక్షణమే చర్ల మండలంలో నిర్మించిన భవనంలో నడిపించాలి**

**(బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఇండియా) నూతన కమిటీ ఎన్నిక**



**భద్రాద్రి కొత్తగూడెం/చర్ల ఆగస్టు 9/ అక్షరం న్యూస్**

బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నియోజకవర్గ స్థాయి సమావేశం ఆగస్టు 2 శనివారం నాడు భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి దాసరి శేఖర్ బి ఎస్ ఎఫ్ ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు అజయ్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి దాసరి శేఖర్ నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాలకు అధ్యక్షులను నియమించడం జరిగింది. అందులో భాగంగానే చర్ల మండల చర్ల మండల బి ఎస్ఎఫ్ఐ (%దీూఖీ×% ) అధ్యక్షులుగా కొట్టే నవీన్ కి నియామక పత్రం అందించి నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కొట్టే నవీన్ మాట్లాడుతూ ప్రభుత్వాలు బహుజన పేద విద్యార్థులకు చట్టపరంగా అందించవలసిన మెరుగైన విద్యను విద్యాసంస్థల్లో కల్పించవలసిన మెరుగైన వసతులను అందించడంలో పూర్తిగా విఫలం అవుతున్నాయని కుట్రపూరితంగానే ఈ విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నారని అన్నారు. చట్టపరంగా విద్యారంగానికి కేటాయించవలసిన నిధులు కేటాయించక పోవడంతో వల్లనే ప్రభుత్వ విద్యా రంగం ఈ విధంగా నాశనం అవుతుందని విమర్శించారు. బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కచ్చితంగా ప్రభుత్వ విద్య రంగ రక్షణకై పోరాడుతుందని ప్రభుత్వ విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కై ఉద్యమిస్తుందని అన్నారు. మహనీయుల వల్లనే ఈరోజు బహుజన జాతులకు విద్య అందుతుందని అన్నారు. మహనీయులు జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే చత్రపతి సాహు మహారాజ్ నారాయణ గురు పెరియార్ రామస్వామి బిర్సా ముండా డా బి ఆర్ అంబేద్కర్ ఉద్ధం సింగ్ మాన్యశ్రీ కాన్సిరాం ఆశయ సాధన కోసం ప్రతి బహుజన బిడ్డకు భారత రాజ్యాంగ ప్రకారం నాణ్యమైన విద్యని అందించే దానికోసం బి ఎస్ఎఫ్ఐ గా మేము కృషి చేస్తామని తెలిపారు. మమ్మల్ని నమ్మి పై నాయకత్వం మాకు ఈ బాధ్యతలను ఇచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం పై నాయకత్వం మా మీద పెట్టుకున్న నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయమని బహుజన వాదాన్ని విద్యార్థుల్లోకి మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. చర్ల మండలంలో అనేక సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నారని తక్షణమే ఎన్నికల్లో విద్యారంగానికి స్థానిక విద్యార్థులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. చర్ల మండల కేంద్రంగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేయాలని ఏకలవ్య పాఠశాలను చర్ల మండల కేంద్రంలో నిర్మించి ఉన్న భవనంలో నడిపించాలని డిమాండ్ చేశారు. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు అంబేద్కర్ రైట్స్ ప్రజాస్వామిక వాదులు పాత్రికేయ మిత్రులు మేధావులు యువకులు బిఎస్ఎఫ్ఐ ని ఆదరించాలని బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఇకనుంచి ఇంటి వద్దనే చెత్త రీసైక్లింగ్..

# యార్డ్‌కు వెళ్లే చెత్త తగ్గించాలి







**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఇంటి వద్దనే రీ సైకిలింగ్ చేసి డంప్ యార్డ్ కు వెళ్ళే చెత్త తగ్గించాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు . వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమాలను ఆయన పర్యవేక్షించారు . గౌతమి నగర్ లోని డి ఆర్ సి సి సెంటర్ , కంపోస్ట్ యార్డ్ , మల్కాపూర్ శివారులోని డంపింగ్ యార్డ్ లను ఆయన సందర్శించారు . ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తను ఇంటి వద్దనే వేరు చేసి తడి చెత్త కంపోస్టింగ్ చేయడం వల్ల బయటకు వెళ్ళే చెత్త తగ్గుతుందని అన్నారు . డి ఆర్ సి సి సెంటర్ లో పొడి చెత్త రీ సైకిలింగ్ చేయడానికి వెళ్ళడం వలన డంపింగ్ యార్డ్ కు కొద్ది చెత్త మాత్రమే చేరుతుందని అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా రెవెన్యూ విభాగం ఆద్వర్యంలో ఆస్తి పన్ను మధింపు చేయడం , పునః పరిశీలించడం చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ ఆర్ ఓ ఆంజనేయులు , ఆర్ ఐ లు శంకర్ రావు , ఖాజా , సానిటరీ ఇన్స్పెక్టర్లు , జవాన్లు , ఆర్ పి లు , స్వశక్తి మహిళలు , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సభ్యుల మధ్య అనుబంధం కేవలం సభ్యత్వంతో కాదు-అది మంచితనంతో కొనసాగాలి



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 4/అక్షరం న్యూస్ :**

–అమీనాపురం మాల సహకార సంఘానికి చెందిన సభ్యుడు బొల్లెద్దు ఇస్సాక్ ఇటీవల అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన విషయం మనందరినీ తీవ్రంగా కలచివేసింది. ఆయన మృతి సంఘానికి పెద్ద నష్టంగా భావించబడుతుంది. ఈ విషాదకర సమయంలో సంఘం కార్యవర్గ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి,వారి బాధను పంచుకున్నారు. సంఘం తరఫున మృతుడి కుటుంబానికి సోమవారం రూ. 15,000/- ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. ఈ చర్య ఒకరి బాధను మరొకరు పంచుకునే మానవీయతకు ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు కోడిరెక్క వెంకన్న,గౌరవ సలహాదారులు నాగెల్లి ఆంధ్రయ,బొల్లెద్దు సామెల్,కోశాధికారి విజయ్ చందర్,మరియు సభ్యులు బొల్లెద్దు అనిల్,బొల్లెద్దు సతీష్, బొల్లెద్దు విజయ్ పాల్గొన్నారు. బంధం చెలామణి కాని ఒక ఆస్తి, మానవీయతే నిజమైన సహకారం. ఈ ఆపద్బాంధవ సహకార చర్య ద్వారా సంఘం తన విలువలను మరోసారి నిరూపించుకుంది. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి భగవంతుడు ఆధ్యాత్మిక బలాన్ని ప్రసాదించాలని సంఘం సభ్యులంతా ఆకాంక్షిస్తున్నారు.

## బూత్ స్థాయి నుండి మండల స్థాయి వరకు బిజెపి బలోపేతం చేయాలి

### – బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 04 అక్షరం న్యూస్**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపిని ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు బూత్ స్థాయి నుండి మండల స్థాయి వరకు బలోపేతం చేయాలని అందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు పెద్దపల్లి పర్యటనకు విచ్చేసిన సందర్భంగా పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ పాల్గొన్నారు అనంతరం పెంజర్ల రాకేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు జిల్లాల పర్యటనలో భాగంగా పెద్దపల్లి అసెంబ్లీకి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికై మొదటిసారి పెద్దపల్లి కి విచ్చేస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ నాయకత్వంలో ఘనంగా స్వాగతం పలుకడం జరిగిందన్నారు పెద్దపల్లి పట్టణంలోని యంబి గార్డెన్లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశనికి పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి ప్రతి బూత్ నుండి ప్రతి వార్డు నుండి భారతీయ జనతా పార్టీ భూత్ అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు సీనియర్ నాయకులు పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయడం జరిగిందన్నారు అనంతరం ఎన్ రామచంద్రరావు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి బిజెపిలో అనేకమైన పదవులు ఉన్నాయని రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలార పర్వతాలు పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ కారంగుల శ్రీనివాస్ జిల్లా కౌన్సిల్ మెంబర్ కావేటి రాజగోపాల్ మేకల శ్రీనివాస్ ఈర్ల శంకర్ వొళ్లే తిరుపతి ఉప్పు కిరణ్ ఎర్రోళ్ల శ్రీకాంత్ మధు కుక్క వంశీ షిండే శివ సాయి కార్యకర్తలు పాల్గొన్నారు

## హరిహర దేవాలయంలో మృత్యుంజయ హెూమంలో పాల్గొన్న ఎన్టీపీసీ ఈడి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

శ్రావణమాసం ను పురస్కరించుకుని సోమవారం ఉదయం ఎన్టిపిసి జ్యోతి నగర్ టౌన్షిప్ లోని హరిహర దేవాలయం లో ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చంద్రకుమార్ సమంత శ్రీమతి రాఖీ సమంత లోక కళ్యాణం కోసం జరిపిన మహా మృత్యుంజయ హెూమం రుద్రహెూమం లో పాల్గొన్నారు. ఇందులో ఎన్టీపీసీ కు చెందిన పలు డిపార్ట్మెంట్ల అధికారులు ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ గుర్తింపు కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు. ఆలయ పూజారి వామన శర్మ యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు అధికారుల కుటుంబాలు పాల్గొన్నాయి.

## పాఠశాలలో వండే నిర్వాహకులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోండి



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 4/అక్షరం న్యూస్ :**

–కేసముద్రం మండలం తహసిల్దార్ కార్యాలయంలో ఏఐసీటియు కార్మిక సంఘం అనుబంధం మధ్యాహ్న భోజనం వర్కర్స్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐసీటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ పాఠశాలలో వంటలు వండడానికి కట్టెలు దొరకడం కష్టంగా ఉంటుందని అయినను అట్టి పొగ ద్వారా వారి యొక్క కండ్లు దెబ్బతింటున్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఉచితగ్యాస్ ఇవ్వాలని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రతి నెల నెల బిల్లులు ఇవ్వాలని ఆయన అన్నారు. ఇంతే కాకుండా కోడిగుడ్ల ధరలు పెరిగిపోవుచున్నందున రాష్ట్ర ప్రభుత్వం ధరలు పెంచి ఇవ్వాలని ఆయన అన్నారు. వీటితోపాటు విద్యార్థుల మెస్ ఛార్జ్ లు పెంచాలని ఆయన అన్నారు. వంట గదులు లేనటువంటి పాఠశాలల్లో తక్షణమే వాటి నీ నిర్మించాలని ఆయన అన్నారు. వీటిసాధన కొరకు దశల వారి పోరాటాలు చేపడతామని ఆయన తెలియజేశారు. తహసిల్దార్ కార్యాలయం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఇట్టి విషయాలను వినతిపత్రం ద్వారా తీసుకొస్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ వినతి పత్రం ఇచ్చినకార్యక్రమంలో పాల్గొన్నవారు కే సరిత, వి సారమ్మ, ఎండి అలీమా, కొమరమ్మ, విజయలక్ష్మి, వెన్ను ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి కళాశాలలో నేషనల్ స్టూడెంట్ పర్యావరణ కాంపిటీషన్

### ఎన్ఎస్పిసి 2025 సర్టిఫికెట్స్ పొంది విజయభేరి



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 04 అక్షరం న్యూస్**

నేషనల్ స్టూడెంట్ పర్యావరణ క్విజ్ కాంపిటీషన్ ఎన్ఎస్పిసి 2025 మినిస్ట్రీ అఫ్ ఎడ్యుకేషన్ నుండి విడుదలైన ఎన్ఎస్పిసి 2025 పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా మా గాయత్రి కళాశాల విద్యార్థులు సుమారు 100కు పైగా క్విజ్ కాంపిటీషన్లో పాల్గొని ఎన్ఎస్పిసి 2025 సర్టిఫికెట్స్ పొంది విజయభేరి మోగించారు ఈకార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ సర్టిఫికెట్స్ ని అందించి అదే విధంగా ఫస్ట్ ఇయర్ విద్యార్థులను ఉద్దేశించి రెగ్యులర్గా కళాశాలకు హాజరైనప్పుడే అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించవచ్చని అలాగే డిగ్రీ సబ్జెక్ట్స్ కాకుండా కాంపిటీటివ్ ఎగ్జామ్ కు ప్రిపేర్ చేయడానికి అవసరమైన నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి డిగ్రీ మంచి ప్లాట్ ఫామ్ అని ఉపన్యసించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవీందర్,నాక్ కో ఆర్డినేటర్ శారద ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సమద్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## రహదారి సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తాం



**ములుగు/నూగూరు వెంకటాపురం/ఆగస్టు 4/అక్షరం న్యూస్:–**

మండలంలో గత రెండు సంవత్సరాలుగా ఇసుక లారీల వల్ల రోడ్లు ధ్వంసం అవడంతో రహదారి సౌకర్యం లేక ప్రజలు పడుతున్న అవస్థలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి రోడ్ల నిర్మా ణాన్ని చేపట్టే వరకు సిపిఎం పార్టీ తరఫున పోరాటం కొనసాగిస్తామని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొప్పుల రఘుపతి అన్నారు. సోమవారం నాడు మండల కేంద్రంలో జరిగిన రాస్తారోకో కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఏజెన్సీ ప్రాంతంలో ధ్వంసమైన రోడ్ల మరమ్మ త్తులను చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్న ప్రభుత్వం మొద్దు నిద్ర విడనాడాలని డిమాండ్ చేశారు. ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణలో నాణ్యత కలిగిన రోడ్లను నిర్మిం చాలని అన్నారు. ఏ క్షణంలోనైనా కూలడానికి సిద్ధంగా ఉన్న రాళ్లవాగు,కుక్క తోర్రె బ్రిడ్జిలను పునర్నిర్మించాలని నిర్మించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలే రోడ్ల విధ్వం సానికి కారణమని విమర్శించారు. ఇసుక ద్వారా వచ్చే ఆదాయం మీద ఉన్న శ్రద్ధ ప్రజా సమస్య లపై లేదని ఎద్దేవా చేశారు. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్ప టికీ పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసే వరకు సిపిఎం పార్టీ ఆందోళన, పోరాటాలను కొనసాగి స్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుమ్మరి శ్రీను,వంక రాములు, మండల నాయకులు శ్రీను,రాంబాబు,వెంకటే శ్వర్లు,రంగయ్య,కృష్ణ, నాగేశ్వరరావు,చిట్టెం ఆదినారాయణ,కోగిల మాణిక్యం,ప్రసాదు,దేవి, నిర్మల,ముత్తేసు,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం కన్నా ప్రజాసేవే తృప్తినిస్తుంది

### 26వ వార్డ్ హెల్పింగ్ హాండ్స్ సేవ యూత్ సభ్యుడు కుక్క శ్రావణ్ కుమార్ ప్రజాసేవ కొరకై మున్సిపల్ ఉద్యోగానికి రాజీనామా

### ఉద్యోగ రాజీనామా పత్రాన్ని స్వీకరించిన మున్సిపల్ కమిషనర్



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 04 అక్షరం న్యూస్**

ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో నిత్యం తమ వార్డులో పేద ప్రజలకు హెల్పింగ్ హాండ్స్ సేవ యూత్ ద్వారా సేవ కార్యక్రమాలు చేస్తూ నేనున్నా అంటూ భరోసా ఇస్తున్నారు కుక్క శ్రావణ్ కుమార్ పెద్దపల్లి పట్టణంకు చెందిన 26 వార్డు శ్రావణ్ కుమార్ తన మున్సిపల్ ఉద్యోగానికి విరమణ రాజీనామా పత్రంను సోమవారం రోజున మున్సిపల్ కమిషనర్ కు అందించారు గత 5 సంవత్సరాలుగా సానిటేషన్ విభాగంలో అవుట్సోర్ ఉద్యోగిగా పనిచేస్తూ ప్రజాసేవ కోసం రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 26వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేయాలని నిర్ణయించుకొని ఉద్యోగం కి రాజీనామా పత్రం ని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కి అందించారు.....

## నిజాయితీ చాటుకున్న వ్యక్తులు,పర్సు పొగట్టుకున్న వ్యక్తికి అందజేత...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /బూర్గంపాడు.అక్షరం న్యూస్/ ఆగస్టు 4:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబూర్గంపహాడ్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మాడుగుల ప్రశాంత్ తన ఆటో లొ (- 28,- 6744) భద్రాచలం వెళ్తుండగా మార్గమధ్యలో రెడ్డిపాలెం గ్రామ సమీపంలో పర్సు పోగొట్టుకున్నాడు. అదే దారిలో భద్రాచలం ఆటోలో వెళుతున్న ఖమ్మం జిల్లా కొణిజర్ల కు చెందిన పెరిక రోషయ్య, చల్లా లక్ష్మీనారాయణ మరియు బాధవత్ లలిత రోడ్డుపై పర్సు పడివుండటం గమనించి దానిలోని సుమారు 16000 రూపాయలు కింద పడి ఉండగా వాటిని తీసుకొచ్చి నిజాయితీ గా బూర్గంపాడు పోలీస్ స్టేషన్ లో ఒప్పజెప్పటం జరిగింది.పర్సులో ఉన్నఐడి కార్డు ఆధారంగా ఎస్ఐ మేడ ప్రసాద్ ఆటో డ్రైవర్ని పిలిపించి పర్సు ఒప్పచెప్పటం జరిగింది.నిజాయితీ చాటుకున్న వారిని బూర్గంపాడు ఎస్ఐ మేడ ప్రసాద్ అభినందించారు...

## గోదావరిఖనిలో ప్రత్యేక అవసరాల పిల్లల కోసం "సమీక్షా మనో వికాస కేంద్రం" ప్రారంభం






**జ్యోతినగర్ ఎన్టిపిసి ఆగస్టు 4 పెద్ద పల్లి జిల్లా అక్షరం న్యూస్**
ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం మనో వికాస కేంద్రం గోదావరిఖనిలో ఆదివారం ప్రారంభమైంది. ఆటిజం, మానసిక వికలాంగత వంటి ప్రత్యేక లక్షణాలు ఉన్న చిన్నారుల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ కేంద్రంలో స్పీచ్ థెరపీ, ఫిజియో థెరపీ, బిహేవియర్ థెరపీ వంటి సేవలు అందుబాటులో ఉంటాయని, కేంద్ర ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి జ్యోతి శ్రీనివాస్ గారు తెలిపారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా సంక్షేమ అధికారి రావుఫ్ ఖాన్ గారు ముఖ్య అతిథిగా హాజరై, కేంద్ర సేవల గురించి అభినందనలు తెలియజేశారు.ఇది సంస్థ యొక్క రెండవ శాఖగా ఏర్పడింది. మొదటి బ్రాంచ్ కరీంనగర్ జిల్లా జ్యోతి నగర్లో గత అయిదేళ్లుగా విజయవంతంగా నడుస్తోంది. నూతనంగా ప్రారంభించిన ఈ కేంద్రం రామగుండం మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా ఉంది.ఆటిజం లక్షణాలు గల చిన్నారులు, వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకులు కేంద్రాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం మొబైల్ నెంబర్ 91334 68099 ద్వారా సంప్రదించవచ్చు.ప్రత్యేక అవసరాల పిల్లలకు నాణ్యమైన సేవలతో పాటు సమాజంలో స్థిరమైన స్థానం కల్పించేందుకు ఈ కేంద్రం విశేషంగా దోహదపడనుందని భావిస్తున్నారు. గోదావరిఖనిలో ఎంతో ప్రాణంగా కొనసాగుతున్న మనో చైతన్య లాంటి స్కూల్ మరొకటి ప్రారంభం కావడంతో ఈ ప్రాంతంలో మానసిక వికలాంగుల పిల్లలకు వారి తల్లిదండ్రులకు ఊరట కలుగుతుంది

## వ్యాళ్ల హరీష్ రెడ్డి చొరవతో కేటీఆర్ సహకారంతో నేడు ఇండియాకు వచ్చిన మహిళ

**కేటీఆర్, వ్యాల హరీష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన బాధిత మహిళ**





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం నియోజకవర్గంలో ఉపాధి దొరకక బతుకుదెరువు కోరకు గల్ఫ్ దేశానికి వెల్లిన రామగుండం నియోజకవర్గం గోదావరిఖనినికి చెందిన ముస్లిం మహిళ అక్కడ చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. పరాయి దేశాలలో చిక్కుకుని బాధపడుతున్న అనేక మందిని కాపాడి క్షేమంగా తీసుకొని వచ్చి ఇంటికి చేర్చినా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామన్న దృష్టికి ట్విట్టర్ %ఇ% ద్వారా తీసుకువెళ్ళి అమ్మాయినీ కాపాడటంలో విహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు వాళ్ల హరీష్ రెడ్డి సహాయం చేశారు. ఈ సందర్భంగా శనివారం బాధితురాలు ఇండియా కు వచ్చిరాగానే తెలంగాణ భవన్ కు చేరుకుని మాజీమంత్రి కేటీ రామన్న, మాజీ ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ లను కలిసి ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా సహాయం చేసిన రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియ జేశారు. బాధితురాలి వెంట మాజీ కో అప్షన్ మెంబర్ తస్నిం బాను జాహిద్ పాషా, వి ఎస ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సిగిరి రాము, మరియు యాకుబ్ తదితరులు వున్నారు.

# రహదారి సమస్యలపై మండల బంద్‌కు ప్రజలు సహకరించాలి

## సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు



**ములుగు/నూగూరు వెంకటాపురం/ఆగస్టు 4/అక్షరం న్యూస్:-**
మండలంలో ఇసుక లారీల వల్ల ధ్వంసమైన రహదారుల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీన జరిగే మండల బంద్ ను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సోమ వారం మండలంలోని రామచంద్రాపురం,ఆలు బాక,ఎదిర, గ్రామాలతో పాటు మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు రాస్తారోకో కార్యక్రమాలు చేపట్టా రు.గత పది సంవత్సరాలు అధికాఆరంలో ఉన్న బిఆర్ఎస్ ఆదాయం కోసం ఇసుకర్యాంప్ లకు అడ్డగోలుగా అనుమ తులు ఇచ్చి,ప్రజలకు రవాణా సౌకర్యం లేకుండా చేసిందని ఆరోపిం చారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలను పక్కనపెట్టి ఆదాయమే లక్ష్యంగా పనిచేస్తుందని ఆరోపించారు.రహదారి సమస్య లను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి దశల వారి పోరాటం చేస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు.ప్రజలు పడుతున్న అవస్థలు మండల బంద్ తో నైన ప్రభుత్వానికి కనువిప్పు కావాలని ఆకాంక్షించారు.మండలంలో యాకన్న గూడెం వరకు బస్సు సౌకర్యం కల్పించడంలో ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.40 గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆరవ తేదీన జరిగే బంద్ కు అన్ని రాజకీయ పార్టీలు, గిరిజన,దళిత సంఘాలు,బీసీ సంఘాలు సహకరించాలని కోరారు.వ్యాపార స్తులు ఉద్యోగులు ,విద్యార్థులు ,ప్రజలు సంపూర్ణ బంద్ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్య క్రమాలలో జిల్లా నాయకులు కుమ్మరి శీను వంక రాములు,మండల నాయ కులు శీను,రాంబాబు, వెంకటేశ్వర్లు, శీను,రంగయ్య,కృష్ణ,నాగేశ్వరరావు, చిట్టెం ఆదినారాయణ,మాణిక్యం,ప్రసాదు,దేవి, ర్మల,సాంబి,ముత్తేసు రమణయ్య,సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్-విజయవంతం

**కమీషనరేట్ పరిదిలో లో 193 మంది విముక్తి..18 కేసులు నమోదు**




**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, మరియు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన/వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హెూటళ్లలో, వివిధ కంపనీలలో పనిచేస్తూ మరియు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా చిల్డ్రన్ హెూమ్ కు పంపించడం జరుగుతుంది. దానిలో భాగంగా కమీషనరేట్ వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్-%శ×% కార్యక్రమం పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం గా ముగిసిందని రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్., గారు ఒక ప్రకటనలో తెలిపారు.రామగుండము కమీషనరేట్ పరిధిలో ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్.ఐ మరియు నలుగురు సిబ్బందిని నియమించి టీం లు ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం జూలై 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమాన్ని కమీషనరేట్ వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించడం జరిగిందనీ, దానిలో కమీషనరేట్ పరిదిలో లి(193)లి మంది బాల బాలికలను గుర్తించడమైనదని తెలిపారు. లిపెద్దపల్లి జిల్లా పరిదిలో బాలురు-52, బాలికలు-19 మొత్తం మంది-71, మరియు 06 కేసులు నమోదు చేసి 08 బాలకార్మికులనిలి విముక్తి చేసి పాఠశాల లో చేర్పించడం జరిగినది. లిమంచిర్యాల జిల్లా పరిదిలో బాలురు-84, బాలికలు-38, మొత్తం మంది-122 మంది మరియు 12 కేసులు నమోదు చేసి 13 మంది బాలకార్మికులనిలి విముక్తి చేసి పాఠశాల లో చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, మరియు ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుందనీ, అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 (చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్) వారికి మరియు డైల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరనీ తెలిపారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని సీపీ అభినందించారు.

## పంచాయతీ కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

**- పరామర్శించిన సీఐటీయూ నాయకులు**



**ములుగు/నూగూరు వెంకటాపురం/ఆగస్టు 4/అక్షరం న్యూస్:-**
విద్యుత్ షాక్ తోమృతి చెందిన బీసీ మరి గూడెం గ్రామపంచాయతీ కార్మికుడు మడకం విజయ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు.సోమవారంవిజయ్ కుటుంబ సభ్యులను ఆయన పరామ ర్శించారు.ఈ సందర్భంగా రాజేందర్ మాట్లా డుతూ..మృతుడు మడకం విజయ్ కుటుంబా నికి ప్రభుత్వం 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికులు చనిపోతే ప్రభుత్వ అధికారులు కనీసం వారి కుటుంబాలను పరామర్శించకపోవడం దారుణ మైన చర్య అన్నారు.గ్రామపంచాయతీ కార్మి కులు ప్రమాదాలకు గురై పిట్టల్లా రాలిపోతున్న ప్రభుత్వం వారి కోసం ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు.వారి కుటుం బాలు దిక్కుతోచని స్థితిలో ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గత సంవత్సరం ములుగు జిల్లా కేంద్రానికి చెందిన బలుగూరు సారయ్య అనే గ్రామపంచాయతీ కార్మికుడు విధుల్లో ఉండగా లారీ యాక్సిడెంట్లో చనిపోతే ఆ కుటుంబానికి ఇంతవరకు ఎటువంటి సహాయం ప్రభుత్వం తరపున అందలేదని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల రక్షణ కోసం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో గ్రామపంచాయతీ కార్మికులు ఎన్న మల్ల రంజిత్ కుమార్,తాటి శ్రీనివాస్,రాగం సంతోష్,గుండమల్ల మధుబాబు,శాంతమూర్తి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఎడ్యుకేషన్ ఎస్జిటిలకు న్యాయం చేయాలి

**- సెటా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల డిమాండ్**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
స్పెషల్ ఎడ్యుకేషన్ విభాగంలో పనిచేస్తున్న ఎస్జిటిలకు స్కూల్ అసిస్టెంట్ (స్పెషల్ ఎడ్యుకేషన్) పదోన్నతుల్లో అవకాశం కల్పించాలని స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ (సెటా) రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి అట్ల శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఆదివారం రంగారెడ్డి జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో జరిగిన పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వారు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై మాట్లాడుతూ స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు గత కొంతకాలంగా ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ, ఇప్పటికీ జాబ్ చార్ట్ విడుదలలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 50 శాతం ఖాళీగా స్కూల్ అసిస్టెంట్ (స్పెషల్ ఎడ్యుకేషన్) పోస్టులలో ప్రస్తుత ఎస్జిటిలకు కనీస సర్వీసు మినహాయింపు ఇవ్వాలని, పదోన్నతుల సీనియారిటీ లిస్టులో వారికి చోటు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు పిసిసి అధికార ప్రతినిధి, పిఆర్టియు వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి వినతిపత్రాన్ని సమర్పించినట్టు వెల్లడించారు. స్పెషల్ ఎడ్యుకేషన్ ఎస్జిటిలకు న్యాయం జరగాలని, వారి సేవలను గుర్తించి పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్ లో బంగారు పతకం సాధించిన సింబాకు సిపి అభినందనలు

**రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పోలీస్ డాగ్ గా రామగుండం పోలీస్ కమీషనరేట్ నార్కోటిక్ డాగ్ "సింబా" ఎంపిక**






**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 4 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
వరంగల్ జిల్లా మమునూరు పిటిసిలో జరిగిన తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ లో కాళేశ్వరం జోన్ నుండి నార్కోటిక్ డాగ్ విభాగం పోటీలో పాల్గొనీ గంజాయి, మత్తు పదార్థాలను గుర్తించడం లో పోలీసు జాగిలం సింబా, డాగ్ హ్యాండ్లర్ ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎం. వేణుగోపాల్ కృష్ణ గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. అదేవిదంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పోలీస్ డాగ్ గా లి"సింబా"లి ఎంపిక కావడం జరిగింది. ఈరోజు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ గారు తమ కార్యాలయం లో నార్కోటిక్ డాగ్ సింబా, డాగ్ హాండ్లర్ ను అభినందనచడం జరిగింది. 2026 సంవత్సరం ఫిబ్రవరిలో పూణేలో జరిగే నేషనల్ పోలీసు డ్యూటీ మీట్ లో పాల్గొని మరిన్ని పతకాలు సాధించాలని తెలంగాణ రాష్ట్రానికి, రామగుండం పోలీస్ కమీషనరేట్ కి మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి పి. కరుణాకర్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, ఆర్ ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామనమూర్తి సంపత్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారత్న నేషనల్ అవార్డుకు ఎంపికైన విశ్వభారతి విద్యాసంస్థల అధినేత బందారపు యాదగిరి గౌడ్




**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
విద్యారత్న నేషనల్ అవార్డు 2025 సంవత్సరమునకు గాను ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి విశ్వభారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ వారు ప్రకటించారు. అవార్డు సెలెక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాదులోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు. .ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకు పోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతిఏటా ప్రజా ఉద్యమకారులకు సంఘ సేవకులకు రచయితలకు మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ ఐదవ తేదీన ఆంధ్ర ప్రదేశ్ లోని తిరుపతిలో నిర్వహించే బహుజన సాహిత్య అకాడమీ 18వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు. సౌత్ ఇండియాలోని ఆరు రాష్ట్రాలైన తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక కేరళ తమిళనాడు మరియు పుదిచ్చే రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగేట్స్ ఈ కార్యక్రమానికి హాజరవుతారని తెలియజేశారు.ఈ అవార్డు లెటర్ అందజేసిన వారిలో బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాన్ల విష్ణు, అవార్డు సెలెక్షన్ కమిటీ మెంబర్ బాధే వెంకటేశం ,కనుకుంట్ల విజయకుమార్ ,మకర అజిత్ కుమార్ తదితరులు ఉన్నారు.జాతీయస్థాయి విద్యారత్న అవార్డు రావడం పట్ల విశ్వభారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు 32 సంవత్సరాలుగా విద్యారంగంలో చేస్తున్న సేవలు గాను స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఈ అవార్డు రావడానికి సంతోషాన్ని ఆనందాన్ని వ్యక్తం చేశారు.రామగుండం ట్రస్మా నాయకులు అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు చైర్మన్ కు విద్యారత్న నేషనల్ అవార్డు రావడం పట్ల శుభాకాంక్షలు తెలియజేశారు.




సైబర్ నేరాల కట్టడికి టెలికం కంపెనీ లు ముందుకొస్తున్నాయి. తమ నెట్‌వర్క్‌ల ద్వారా జరిగే సైబర్ నేరాలు, మోసాలు, కుంభకోణాలను కట్టడి చేసేందుకు రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియాతో కలిసి పని చేసేందుకు ఎయిర్‌టెల్ సంసిద్ధత వ్యక్తం చేసింది. దీనికి సంబంధించి ఈ రెండు కంపెనీలకు ఒక ప్రతిపాదన చేసినట్టు టెలికం శాఖ (డాట్), ట్రాయ్‌కు తెలిపింది. సైబర్ కేటుగాళ్ల చేతుల్లో మోసపోతున్న వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఇందుకోసం అందరం కలిసి పని చేద్దామని రెండు కంపెనీలకు విడి విడిగా లేఖలు రాసింది. గత ఏడాది తొలి తొమ్మిది నెలల్లోనే సైబర్ కేటుగాళ్లు వివిధ రకాల మోసాలతో అమాయక వినియోగదారుల నుంచి రూ.11,000 కోట్లకుపైగా కొల్లగొట్టడంతో దేశవ్యాప్తంగా పోలీసుల వద్ద 17 లక్షలకుపైగా కేసులు నమోదైన విసయాన్ని ఎయిర్‌టెల్ ఆ లేఖలో గుర్తు చేసింది.తెలివి మీరిన మోసగాళ్లు.. డిజిటల్ పేమెంట్స్ పెరిగిపోవడంతో సైబర్ నేరగాళ్లు మరింతగా రెచ్చిపోతున్నారు. టెక్నాలజీ కూడా ఇందుకు కలిసి వస్తోంది. టెలికం ఖాతాదారుల ఇమెయిల్స్, మొబైల్ నంబర్లు సేకరించి ఫిషింగ్, స్పామ్‌ల ద్వారా వారి బ్యాంకు ఖాతాలు కొల్లగొడుతున్నారు. ఇంకొందరు నకిలీ లోన్ ఆఫ ర్లు, మోసపూరిత పేమెంట్స్ పేరుతో టోపీ పెడుతున్నారు. కృత్రిమ మేధ (ఏఐ) కూడా వీరికి తోడవడంతో అచ్చం ఖాతాదారుల వాయిసను అనుకరిస్తూ బంధుమిత్రులతో మాట్లాడుతూ అందినకాడికి దోచుకుంటున్నారు. దీంతో ఎయిర్‌టెల్ ఇటీవల తన ఫ్రాడ్ డిటెక్షన్ సొల్యూషన్స్‌ను పటిష్టం చేసింది. ఓటీటీ యాప్స్, వాట్సప్, టెలిగ్రాం, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం వంటి ప్లాట్‌ఫామ్స్ ద్వారా వచ్చే అనేక నకిలీ వెబ్‌సైట్లను బ్లాక్ చేసింది.

అయితే సైబర్ నేరగాళ్లు రోజు రోజుకీ అధునాతన టెక్నాలజీతో రెచ్చిపోతున్నందున టెల్కోలన్నీ కలిసికట్టుగా వారి ఆటకట్టించడం మేలని ఎయిర్‌టెల్ తన లేఖలో పేర్కొంది.

## భారత్ కంటే వెనకబడ్డ జపాన్.. అసలు ఆ దేశంలో ఏం జరుగుతోందో తెలిస్తే..



భారత్ జపాన్‌ను అధిగమించింది. నామినల్ జీడీపీ పరంగా ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద దేశంగా అవతరించింది. ఇది భారతీయులందరూ సంతోషించదగ్గ విషయం. అయితే, ఈ అంశానికి మరో కోణం కూడా ఉందని వెల్త్ అడ్వైజర్ హర్షల్ భట్టే లింక్డ్‌ఇన్‌లో రాసుకొచ్చారు. వ్యవస్థాగత లోపాలు జపాన్ వెనుకబాటుకు ప్రధాన కారణమని అన్నారు.2010లో జపాన్ ఆర్థిక వ్యవస్థ విలువ 6 ట్రిలియన్ డాలర్లుగా ఉండేది. కానీ నేడు అది కేవలం 4.2 ట్రిలియన్ డాలర్లకు కుంచించుకుపోయింది. మరోవైపు, భారత ఆర్థిక వ్యవస్థ గత పదేళ్లలో రెండింతలై 4 ట్రిలియన్ మార్కు దాటింది. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా అవతరించింది.అంతర్జాతీయ ద్రవ్య నిధి లెక్కల ప్రకారం, ఈ ఏడాది భారత వృద్ధి రేటు 6.2 శాతం నుంచి 6.5 శాతం వరకూ ఉండే అవకాశం ఉంది. వినియోగంలో వృద్ధి, మౌలిక వసతులపై పెట్టుబడులు పెరగడం వంటివి ఆర్థికాభివృద్ధికి చోదక శక్తులుగా ఉన్నాయి. అంతర్జాతీయ పెట్టుబడుల రాక పెరుగుతుండటంతో పాటు తలసరి ఆదాయం కూడా గత పదేళ్లల్లో రెట్టింపైంది.అయితే, భారత్ పూర్తిస్థాయిలో తన సామర్థ్యాలను వినియోగించుకోవట్లేదని భట్టే అభిప్రాయపడ్డారు. గతంలో జపాన్, చైనా వలెనే వరుసగా భారత్ కొన్ని సంవత్సరాల పాటు 8 శాతానికి పైగా వార్షిక వృద్ధి రేటు సాధించాల్సిన అవసరం ఉందని అన్నారు. భారత్‌లో ప్రస్తుతం మౌలిక వసతులపై పెట్టుబడి 24 శాతంగా ఉందని, ఇది 32 శాతానికి పెరగాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.గొప్ప వృద్ధి రేటు సాధించాలంటే మౌలిక వసతులపై పెట్టుబడులు భారీగా పెరగాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. అప్పుడే, దేశ ప్రజలను పేదరికం నుంచే బయటపడేయడం సాధ్యమవుతుందని అన్నారు. బలమైన ఆర్థిక వ్యవస్థ రూపుదిద్దుకుంటుందని చెప్పారు.ఇక జపాన్ వెనకబడటానికి ప్రధాన కారణం వృద్ధుల జనాభా పెరగడమేనని భట్టే తెలిపారు. జపాన్ జనాభాలో 65 ఏళ్లకు పైబడిన వారి వాటా 30 శాతం. దీంతో, అక్కడ కార్మికుల కొరత ఎక్కువైంది. వినియోగం, ఉత్పాదకత తగ్గాయి. వృద్ధులకు పెన్షన్లు, వైద్య ఖర్చులు భారంగా మారాయి. అంతిమంగా ఈ వ్యవస్థాగత లోపాలు జపాన్‌కు గుదిబండగా మారాయి. భారత్ పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నం. ఇక్కడ దేశ ప్రజల సగటు వయసు 29.5 సంవత్సరాలు. దీంతో, యువత భారత ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అయితే , యువత శక్తి సామర్థ్యాలను పూర్తిస్థాయిలో దేశానికి ఉపయోగపడాలంటే విద్య, ఉద్యోగాల కల్పన, కొత్త నైపుణ్యాల్లో శిక్షణ అవసరమని భట్టే అభిప్రాయపడ్డారు. ఇవి లేని పక్షంలో యువ శక్తి నిరుపయోగంగా మారుతుందని హెచ్చరించారు. ప్రస్తుతం కొంత అభివృద్ధి జరుగుతున్నా చేయాల్సింది ఇంకెంతో ఉందని భట్టే ముగించారు.




## లాభాలతో ప్రారంభం.. 450 పాయింట్లకు పైగా లాభపడిన సెన్సెక్స్



యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య చర్చల పొడిగింపును జులై 9 వరకు వాయిదా వేయడంతో 50 శాతం టారిఫ్‌ల అమలు వాయిదా పడడం అంతర్జాతీయ మార్కెట్లపై సానుకూల ప్రభావాన్ని చూపింది. దీంతో దేశీయ సూచీలు కూడా ఈ వారాన్ని లాభాలతో ప్రారంభించింది.యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య చర్చల పొడిగింపును జులై 9 వరకు వాయిదా వేయడంతో 50 శాతం టారిఫ్‌ల అమలు వాయిదా పడడం అంతర్జాతీయ మార్కెట్లపై సానుకూల ప్రభావాన్ని చూపింది. దీంతో దేశీయ సూచీలు కూడా ఈ వారాన్ని లాభాలతో ప్రారంభించింది. ఐటీ, ఆటో, మెటల్ స్టాక్స్ రంగాల్లో కొనుగోళ్లు వెల్లువెత్తడంతో సోమవారం దేశీయ సూచీలు లాభపడ్డాయి. ఆసియా మార్కెట్లతో పాటు సెన్సెక్స్, నిఫ్టీ కూడా లాభాలతో ముగిశాయి. (%దీబంఱఅవం చీవఱం). గత శుక్రవారం ముగింపు (81, 721)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 200 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఒక దశలో 700 పాయింట్లకు పైగా లాభపడి 82, 492 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. అయితే మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు మొదలయ్యాయి. దీంతో సెన్సెక్స్ కిందకు దిగి వచ్చింది. చివరకు 455 పాయింట్ల లాభంతో 82, 176 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. 148 పాయింట్ల లాభంతో 25, 001 వద్ద రోజును ముగించింది. 25 వేల మార్క్‌కు పైన ముగిసింది. సెన్సెక్స్‌లో హడ్కో, దివీస్ ల్యాబ్స్, సోలార్ ఇండస్ట్రీస్, ఆస్ట్రాల్ లిమిటెడ్ షేర్లు లాభాల్లో ముగిశాయి. బాలకృష్ణ ఇండస్ట్రీస్, ఎటర్నల్, దాల్మియా భారత్, ఏంజెల్ వన్ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 379 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 173 పాయింట్లు ఎగబాకింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.08గా ఉంది.




## ఎక్కడ కనిపించినా విడిచిపెట్టకుండా తెచ్చి తినండి..



టొమాటోలను మనం రోజూ వంటల్లో వేస్తూనే ఉంటాం. ఏ కూర అయినా సరే టొమాటోలు లేనిదే పూర్తి కాదు. టొమాటోలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. అయితే టొమాటోల్లోనూ అనేక రకాలు ఉన్నాయి. వాటిల్లో రామ ములక్కాయలు కూడా ఒకటి. ఇవి టొమాటోల మాదిరిగానే ఉంటాయి. కానీ పరిమాణంలో చాలా చిన్నగా ఉంటాయి. ఇవి కూడా టొమాటోల జాతికి చెందినవే. రామ ములక్కాయలు మనకు గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా లభిస్తుంది. సూపర్ మార్కెట్లు లేదా రైతు బజార్‌లలోనూ కొన్ని చోట్ల ఈ కాయలను విక్రయిస్తుంటారు. అయితే టొమాటోలలాగే రామ ములక్కాయలు కూడా మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. వీటిని కచ్చితంగా ఆహారంలో భాగం చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

కళ్ల ఆరోగ్యానికి..రామ ములక్కాయలను తినడం వల్ల యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ముఖ్యంగా ఈ కాయల్లో లైకోపీన్ అధికంగా ఉంటుంది. అందువల్లే ఈ కాయలు ఎరుపు రంగులో ఉంటాయి. లైకోపీన్ చాలా శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. ఇది ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. దీంతో క్యాన్సర్, గుండె జబ్బులు, డయాబెటిస్ వంటి వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చు. ఈ కాయల్లో ఉండే బీటా కెరోటీన్ మన శరీరంలో విటమిన్ ఎ గా మార్పు చెందుతుంది. లుటీన్ అనే మరో యాంటీ ఆక్సిడెంట్ కూడా ఈ కాయల్లో అధికంగానే ఉంటుంది. విటమిన్ ఎ, లుటీన్ కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. రామ ములక్కాయల్లో ఉండే నారింజైన్, నారింజెనిన్ అనే సమ్మేళనాలు యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. ఇవి కళ్ల వాపులను తగ్గిస్తాయి.

గుండె ఆరోగ్యానికి..రామ ములక్కాయల్లో ఉండే లైకోపీన్‌ను అధిక మొత్తంలో పొందాలంటే ఈ కాయలను ఎల్లప్పుడూ ఉడకబెట్టి మాత్రమే తినాలి. పచ్చి వాటికన్నా ఉడకబెట్టిన కాయల్లోనే మనకు లైకోపీన్ అధిక మొత్తంలో లభిస్తుంది. లైకోపీన్ వల్ల గుండె కండరాల వాపులు రాకుండా అడ్డుకోవచ్చు. రక్త నాళాల్లో బ్లడ్ క్లాట్స్ ఏర్పడకుండా నివారించవచ్చు. దీంతో హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ కాయల్లో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. రామ ములక్కాయల్లో ఉండే క్లోరోజెనిక్ యాసిడ్ కొవ్వు మెటబాలిజంను పెంచుతుంది. దీంతో శరీరంలో పేరుకుపోయిన మొండి కొవ్వు సైతం కరిగిపోతుంది. ఫలితంగా అధిక బరువు సులభంగా తగ్గుతారు.ఎముకల ఆరోగ్యానికి.. రామ ములక్కాయల్లో ఉండే లైకోపీన్ క్యాన్సర్లు రాకుండా అడ్డుకుంటుందని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ముఖ్యంగా ప్రోస్టేట్, బ్రెస్ట్ క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. లైకోపీన్ వల్ల మహిళల్లో ఎముకలు ఆరోగ్యంగా, దృఢంగా మారుతాయి. వృద్ధాప్యంలో వచ్చే ఆస్టియో పోరోసిస్ రాకుండా అడ్డుకోవచ్చు. ఈ కాయల్లో ఉండే క్యాల్షియం, విటమిన్ కె ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు ఈ కాయలను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. చర్మం లేదా జుట్టు సమస్యలు ఉన్నవారు ఈ కాయలను మెత్తని పేస్ట్‌లా చేసి ఫేస్ ప్యాక్ లేదా హెయిర్ ప్యాక్‌లా కూడా ఉపయోగించవచ్చు. ఫేస్ ప్యాక్ చేసుకుంటే అందులో కాస్త తేనె కలపాలి. అదే జుట్టుకు వాడితే ఆ పేస్ట్‌లో కాస్త పెరుగు కలిపి వాడాలి. దీంతో చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. చుండ్రు, జుట్టు రాలడం తగ్గుతాయి. ఇలా రామ ములక్కాయలతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

## రోజుకు ఒక యాపిల్ పండును కచ్చితంగా తినాల్సిందే..



రోజూ ఒక యాపిల్ పండును తింటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరం రాదని చెబుతుంటారు. అయితే ఈ నానుడి పూర్వకాలం నుంచి ఉన్నదే. దీని వెనుక శాస్త్రీయ కారణాలు ఏమీ లేనప్పటికీ మనకు ప్రకృతిలో అందుబాటులో ఉన్న అత్యంత పోషక విలువలు కలిగిన పండ్లలో యాపిల్ ఒకటి. ఇందులో మన శరీరానికి కావల్సిన దాదాపు అన్ని విటమిన్లు, మినరల్స్ లభిస్తాయి. అందుకనే ఈ పండును రోజూ తినాలని వైద్యులు సూచిస్తుంటారు. అయితే రోజుకో యాపిల్ పండును కచ్చితంగా తినాల్సిందేనని సోషకాహార నిపుణులు చెబుతున్నారు. అది ఎందుకనే విషయంపై కూడా వారు సమాధానాలు చెబుతున్నారు. అవేమిటంటే..జీర్ణ సమస్యలకు.. నేటి తరుణంలో చాలా మంది మలబద్దకం సమస్యతో బాధపడుతున్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు ఈ సమస్య చాలా మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. మలబద్దకం సమస్య నుంచి ఎలా బయట పడాలా అని ఆలోచిస్తున్నారు. దీన్ని నిర్లక్ష్యం చేస్తే శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతాయి. ఇది అవయవాల ఫెయిల్యూర్‌కు దారి తీస్తుంది. మలబద్ధకాన్ని నివారించకపోతే దీర్ఘకాలంలో ఇది పైల్స్‌గా మారుతుంది. అప్పుడు సమస్య మరింత ఎక్కువవుతుంది. అయితే ఈ సమస్యకు పూర్తిగా చెక్ పెట్టేందుకు యాపిల్ పండు పనిచేస్తుంది. దీన్ని రోజూ తింటే మలబద్దకం తగ్గడమే కాదు, జీర్ణ వ్యవస్థ కూడా ఆరోగ్యంగా ఉంటుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. అసిడిటీ సమస్య బాధించదు. అజీర్తి తగ్గుతుంది. చాలా మంది ఈ సమస్యలను ఎదుర్కొంటున్నారు కనుక వీటికి మెడిసిన్లను వాడే బదులు రోజుకు ఒక యాపిల్ పండును తింటే ఎంతో మేలు చేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కనుకనే రోజుకు ఒక యాపిల్‌ను తినాలని వారు సూచిస్తున్నారు.గుండె ఆరోగ్యానికి.. ఇక జీర్ణ వ్యవస్థల తరువాత అసలు సమస్య గుండెకు సంబంధించింది. ప్రస్తుతం చాలా మంది గుండె పోటు బారిన పడుతున్నారు. గతంలో పెద్దలకు మాత్రమే ఇది వచ్చేది. కానీ ఇప్పుడు చిన్న వయస్సులో ఉన్నవారు కూడా గుండె పోటుతో మరణిస్తున్నారు. అయితే ఇలా కాకుండా ఉండాలంటే రోజుకు ఒక యాపిల్‌ను తినాలని వైద్యులు సూచిస్తున్నారు. యాపిల్‌ను తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. బీపీ అదుపులోకి వస్తుంది. రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. తీవ్ర రక్త స్రావం జరగకుండా అడ్డుకోవచ్చు. ఇన్ని లాభాలు ఉన్నాయి కనుకనే గుండె ఆరోగ్యంగా ఉండాంటే రోజూ ఒక యాపిల్‌ను తినాల్సిందేనని వారు సూచిస్తున్నారు.అధిక బరువుకు.. ప్రస్తుతం చాలా మందిని ఇబ్బందులకు గురి చేస్తున్న సమస్యల్లో అధిక బరువు కూడా ఒకటి. బరువు తగ్గడం అన్నది చాలా కష్టంగా మారుతోంది. అయితే రోజుకో యాపిల్‌ను తింటే బరువును సులభంగా తగ్గించుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. రోజుకో యాపిల్‌ను తింటే టైప్ 2 డయాబెటిస్ అదుపులో ఉంటుందని, ఊపిరితిత్తులు మెరుగ్గా పనిచేస్తాయని, మెదడు ఆరోగ్యంగా ఉంటుందని అంటున్నారు. ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా ఉండాలన్నా కూడా యాపిల్ పనిచేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ కె, క్యాల్షియం ఎముకల సాంద్రతను పెంచుతాయి. దీంతో ఎముకలు దృఢంగా మారుతాయి. ఇలా ఇన్ని లాభాలు ఉన్నాయి కనుకనే రోజూ ఒక యాపిల్‌ను తినాల్సిందేనని వైద్యులు సూచిస్తున్నారు.